www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
మంగళవారం 25, మార్చి 2025
సంపుటి : 15
సంచిక : 154
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews
akshithatelugudaily

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం


BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321



## టన్నెల్ వద్ద నిరంతర పర్యవేక్షణ

- సీనియర్ ఐఏఎస్ కు బాధ్యతలు
- సీఎం రేవంత్ ఆదేశం

వార్త 2లో



ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనం తరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు.



## పల్లెల్లో పడకేసిన పాలన

వివరాలు 2లో

- సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు
- పల్లెల దుస్థితిపై కేటీఆర్ మండిపాటు



## రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు

- ఎంఎంటీఎస్ ఘటనపై బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే ఘటనలని మండిపాటు

2



## తానా సదస్సుకు సిఎం రేవంత్‌కు ఆహ్వానం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా కాన్ఫరెన్స్ అమెరికాలో జూలై 3 నుంచి 5 వరకు జరగనున్నది. ఇందుకోసం ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు సిఎం రేవంత్‌ను కూడా తానా ప్రతినిధులు ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి 24 వ తానా సదస్సుకు ఆహ్వానించారు.

## జగదీష్ రెడ్డికి సస్పెన్షన్ ఎత్తివేయాలి

### స్పీకర్ కు వినతి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను కలిసిన వారిలో జగదీశ్ రెడ్డి, హరీశ్‌రావు, కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల డాక్టర్ సంజయ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కేపీ వివేకానంద, అనిల్ జాదవ్, చింతా ప్రభాకర్, మాణిక్‌రావు ఉన్నారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మార్చి 13న అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సెషన్ పూర్తయ్యే వరకు సభ నుంచి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. దీంతో ఈ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీశ్‌రెడ్డి సభకు హాజరయ్యే అవకాశం లేదు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తీర్మానాన్ని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టగా, జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.





## మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకు

- ఎంఎంటీఎస్ ఘటన అత్యంత బాధాకరం
- మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు


## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికకు షెడ్యూల్ విడుదల

### ఏప్రిల్ 23న పోలింగ్..

### 25న ఫలితాలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామి నేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. అదే నెల 23న పోలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.



## హైడ్రాపేరుతో దందాలు చేస్తే కఠిన చర్యలు

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హైడ్రా పేరుతో లావాదేవీలు, సెటిల్‌మెంట్లు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. ఇలాంటి దందాలను చూస్తూ ఊరుకునేది లేదని సోమవారం ఆయన స్పష్టం చేశారు. వంశీరామ్ బిల్డర్స్‌పై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ విషయంపై చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. ఒక్క వంశీరామ్ బిల్డర్స్ మాత్రమే గాకుండా, రాజ్‌పుష్ప వంటి బిల్డర్స్‌కు కూడా బఫర్ జోన్లలో డంపింగ్ చేశారని రంగనాథ్ తెలిపారు. వారందరికి ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. హై డ్రా పేరుతో సెటిల్ మెంట్లు- చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే చాలా కేసులు నమోదయ్యాయని అలాంటి అధికారులు ఉంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.



## ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

వార్త 2లో

### జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గన్నారు. విద్యార్థులనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశనమౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ-ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ-ల్లోనూ వీసిలను ఆర్ఎస్ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు.






## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

- నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు
- త్వరలోనే భూముల విలువ పెంపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

# పల్లెల్లో పడేకేసిన పాలన

## సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు

## పల్లెల దుస్థితిపై కేటీఆర్ మండిపాటు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పాలనలో పల్లెన్నీ పట్టించుకునే నాథుడే లేడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు. అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయని ధ్వజమెత్తారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని.. దీంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒకవైపు తాగునీరు, మరోవైపు విద్యుత్ కోతలు ప్రజలను వెంటాడుతున్నాయని అన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే అదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

# రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు

## ఎంఎంటీఎస్ ఘటనపై బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే ఘటనలని మండిపాటు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మహిళలకు రోజురోజుకూ రక్షణ లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తనను రక్షించుకునేందుకు రైలు నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని రైల్వే ఎస్పీ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయని, ఎక్కడా భద్రత లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్, మెట్రో రైలులో కూడా వేధింపులు జరగటం బాధాకరమని, ఇప్పటికైనా లోకల్ రైల్‌ల్లోనూ భద్రతను పెంచాలని ఆమె డిమాండ్‌చేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని తాము పదేపదే చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు.

# మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకు

## ఎంఎంటీఎస్ ఘటన అత్యంత బాధాకరం

## మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట మహిళలపై దాడులు, అత్యాచారాలు జరగటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న ఎంఎంటీస్ రైలు యువతిపై అత్యాచారయత్నం జరగటం, యువతి రైలు నుంచి దూకడం అత్యంత విచారించతగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర రాజధానిలో ఇలాంటి దారుణాలు జరుగుతుంటే, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, రైల్వే సిబ్బంది ఏం చేస్తున్నట్లు? అని ప్రశ్నించారు. ఆ కీచకుడి నుండి తనను తాను కాపాడుకోవడం కోసం రైలు నుంచి దూకి తీవ్రంగా గాయపడి, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ ఆడబిడ్డ దీన స్థితికి ఎవరు బాధ్యులు? ఇందిరమ్మ రాజ్యంలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటన్నారు. గతేడాదితో పోలిస్తే, ఈ ఏడాదిలో అత్యాచారం కేసులు 29 శాతం పెరుగుదలతో 2945 కేసులు నమోదైనట్లు సాక్షాత్తు డీజీపీ ప్రకటించారని గుర్తుచేశారు. అంటే సగటున ప్రతి నెలా 250 అత్యాచార కేసులు నమోదవుతున్న దారుణమైన పరిస్థితి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రతీ రోజూ రాష్ట్రంలో మహిళలలు అత్యాచారాలు, హత్య, వేధింపులకు గురవుతుంటే ప్రభుత్వం చేతులు ముడుచుకు చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో దారుణంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలది ంచుకోవాలన్నారు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాంతి భద్రతలు పడిపోవడానికి మీ చేతగాని పాలనే కారణమని ఆరోపించారు. ఇప్పటికైనా మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్‌చేశారు.

# పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీపై అధికారుల విచారణ

## పరీక్షా కేంద్రం చీఫ్ గోపాల్, డిపార్ట్‌మెంట్ అధికారి సస్పెండ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే తొలి పరీక్ష రోజే.. ఎగ్జాం ప్రారంభమైన 10 నిమిషాలకే తెలుగు ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లీకేజ్ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. నకిరేకల్ గురుకుల పాఠశాలలో తెలుగు ప్రశ్నపత్రం లీకైనట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు కూడా. అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని తొలుత తేల్చినా.. పోలీసులు విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నప్పటికీ పరీక్ష సెంటర్లోకి ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో ఇద్దరు అధికారులను విధుల నుంచి తొలగించారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్‌ను, డిపార్ట్‌మెంటల్ అధికారి రామ్మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. పరీక్ష కేంద్రం ఇన్విజిలేటర్‌గా ఉన్న టీజీటీ సుధారాణిని కూడా సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ప్రశ్నాపత్రం ఇచ్చిన విద్యార్థిని కూడా డీబార్ చేశారు. ఇప్పటికే ప్రశ్నపత్రం లీక్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో ఓ బాలుడు, జిరాక్స్ కేంద్రం నిర్వాహకుడు ఉన్నారు. పరీక్ష జరుగుతున్న గది వద్దకు బాలుడు గోడ దూకి వచ్చినట్లు తెలుస్తుంది. అనంతరం విద్యార్థి పరీక్ష రాస్తుండగా కిటికీలో నుంచి ప్రశ్నపత్రం ఫొటో తీసి, అనంతరం ఈ ప్రశ్నపత్రం కాపీని ఆ బాలుడు జిరాక్స్ కేంద్రంలో ఇచ్చినట్లు సమాచారం.

# బెట్టింగ్ యాప్ ఓనర్లపై కేసునమోదు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. యాప్ యజమానులే టార్గెట్‌గా పోలీసుల చర్యలు చేపట్టారు. ఇప్పటికే 19మంది యాప్ ఓనర్లపై కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మీ డాట్ కామ్, ఏ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365 జై365, జెట్‌ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు ఫైల్ అయ్యాయి. ఇల్లీగల్ బెట్టింగ్‌కు నిర్వాహకులే బాధ్యులని ప్రాథమిక ఆధారాలు సేకరించారు. వారందరిని నిందితులుగా చేర్చి మియాపూర్ కోర్టులో మెమో దాఖలు చేశారు.

# టన్నెల్ వద్ద నిరంతర పర్యవేక్షణ

## సీనియర్ ఐఏఎస్ కు బాధ్యతలు సీఎం రేవంత్ ఆదేశం



**హైదరాబాద్, క్షిత ప్రతినిధి :**

ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

# ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

## నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు

## త్వరలోనే భూముల విలువ పెంపు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎల్ఆర్ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు వందశాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు మార్చ్ 31 వరకు ఉందని.. ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు. త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ- సర్వేయర్‌ను నియమిస్తామని.. అలాగే లైసెన్డ్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్లు ఉన్నారని వీరికి శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు. సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు. పాత దరఖాస్తులలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం తరస్కరించిందని దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్పిలేట్ ఆథారిటిలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని.. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. రూరల్ ఏరియాకు సంబందించి కేంద్రం ఇంకా ఎలాంటి క్లారిటీ- ఇవ్వలేదని పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపై మంత్రి పొంగులేటి స్పష్టత ఇచ్చారు. తనకు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి మధ్య ఎలాంటి సమస్య లేదని చెప్పారు. అనిరుధ్ రెడ్డితోనే కాకుండా ఇతర ఏ ఎమ్మెల్యేతో కూడా విభేదాలు లేవని వివరణ ఇచ్చారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

## వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని, ఆందోళన చెందవద్దని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటు-దన్న ఆయన.. నష్టం జరిగిన ప్రాంతాల్లో అధికారులు వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు.. గతంలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు.. వైఎస్ జగన్ రైతులను ఆదుకోవడం మర్చిపోయి.. విలాసాలు కోసం వేల కోట్లు- ఖర్చు చేశారన్నారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హెక్టార్‌కు ఇన్‌పుట్ సబ్సిడీని రూ.25 వేల నుంచి రూ.35 వేలకు అందించిన విషయం జగన్ రెడ్డికి కనిపించలేదా అని ప్రశ్నించారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకుంటుందన్నారు అచ్చెన్నాయుడు.. అరటి, మొక్కజొన్న, బొప్పాయి, వరి పంటలకు కొన్నిచోట్ల అకాల వర్షాలతో పంట నష్టం జరిగిందని వివరించారు.. గత అయిదేళ్లలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఒక్క ఏడాది కూడా ఆదుకోలేదన్నారు.. నాటి వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులు అకాల వర్షాలతో నష్టపోయి రోడ్డున పడ్డా పరిహారం అందించకుండా జగన్ రెడ్డి విలాసాల కోసం వేలకోట్లు- వృథా చేశారని ఆరోపించారు.. గతంలో ఎన్నడూ లేని విధంగా పరిహారం అందించి రైతులకు అండగా నిలబడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటు-ందని స్పష్టం చేశారు.. ఇప్పటికే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అకాల వర్షాలతో జరిగిన పంట నష్టం వివరాలను సేకరిస్తున్నారు. అరటి రైతులకు హెక్టారుకు రూ.35,000 మేర ఇన్ పుట్ సబ్సిడీ అందచేస్తాం.. మొక్కలు తిరిగి వేసుకునేందుకు అదనంగా హెక్టారుకు రూ.75 వేలు అందజేయడం జరుగుతుంది. మొత్తం రూ.1,10,000 వరకు సాయం అందుతుందన్నారు.. ఇన్సూరెన్స్ ఉంటే వారికి అదనంగా చెల్లింపులు ఉంటాయని వెల్లడించారు.. అనంతపురం, సత్యసాయి, కడప, ప్రకాశం జిల్లాల్లో ఇప్పటికే అధికారులు పర్యటించి వివరాలు సేకరిస్తున్నారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా త్వరలో ఎన్యూమరేషన్ పక్రియ మొదలవుతుంది. రైతులు ఎవరూ అధైర్యపడవద్దు, ఆందోళన చెందవద్దు అని ధైర్యం చెప్పారు మంత్రి అచ్చెన్నాయుడు..

# సలాబత్పూర్ ఆలయ కమిటీ ఏర్పాటు

**కామారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయానికి నూతన కమిటీని ఏర్పాటు- చేస్తూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలోని పెద్ద శక్కర్గ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ లింగప్ప పటేల్, మాజీ ఎంపీపీ అనుసుయబాయి కుమారుడు రామ్‌పటేల్ ను చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ ధర్మకర్తల సభ్యులుగా శ్రీనివాస్, -కై-లాష్, నాగనాథ్, కుశాల్ రావు, పండరి, లక్ష్మీబాయిని నియమించారు. తనకు ఆలయ చైర్మన్ గా నియమించినందుకు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు నూతన చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని, తెలంగాణ, మహరాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన భక్తుల ఆరాధ్య దైవం ఆంజనేయ స్వామి సేవలో ఉంటూ, భక్తులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. రాబోయే హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహిస్తామని నూతన చైర్మన్ రాంపటేల్ వెల్లడించారు.

# కడప మేయర్ అవినీతిపై విచారణ

## షోకాజ్ నోటీసులు జారీచేసిన ప్రభుత్వం

**కడప, అక్షిత ప్రతినిధి :**

పలు ఆరోపణల నేపథ్యంలో కడప మేయర్, వైసీపీ నేత సురేశ్ బాబుపై విజిలెన్స్ విచారణ పూర్తయింది. దీంతో ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది.మేయర్ పదవి నుంచి ఎందుకు తొలగించకూడదో 15 రోజుల్లో సమాధానం చెప్పాలని ఆ నోటీసుల్లో మేయర్ సురేశ్ బాబుకు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఈ షోకాజ్ నోటీసులపై సమాధానం చెప్పాలంటూ మేయర్ సురేష్ బాబును టీడీపీ పోలీట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ క్రమంలో సోమవారం విలేకర్ల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. నగరంలో మేయర్ సురేష్ బాబు తన ఇష్టా రీతిగా కాంట్రాక్ట్‌లు కేటాయించారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా.. తన కుటుంబ సభ్యులకు సైతం కాంట్రాక్ట్‌లు కేటాయించినట్లు- విమర్శలు వెల్లువెత్తాయి. కార్పొరేషన్‌లో చోటు చేసుకున్న అవినీతిని స్థానిక ఎమ్మెల్యే ఎండగడుతూన్నారు. ఆ క్రమంలో మేయర్ సురేష్ బాబు వ్యవహారిస్తున్న తీరుతోపాటు- ఆయన అవినీతిని సైతం వెలుగులోకి తీసుకు వచ్చారు. . వీటిపై విజిలెన్స్ విచారణ జరపాలంటూ రాష్ట్రప్రభుత్వానికి ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ విచారణలో మేయర్ అవినీతి వ్యవహారం బట్టబయిలు అంది. ఈ నేపథ్యంలో మేయర్ పదవికి ఎందుకు రాజీనామా చేయకూడదో 15 రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

# ఢిల్లీ మద్యం కన్నా జగన్ మద్యమే అతిపెద్ద స్కామ్

## సమీప బంధువు ద్వారా 2వేల కోట్లు దుబాయ్‌కు తరలింపు

## లోక్‌సభలో ప్రస్తావించిన ఎంపి శ్రీకృష్ణదేవరాయలు

**న్యూఢిల్లీ అక్షిత ప్రతినిధి :**

: ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కన్నా ఎపిలో జగన్ మద్యం కుంభకోణం అతి పెద్దదని తెలుగుదేశం ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు సంచలన ఆరోపణలు చేశారు. లిక్కర్ ఉత్పత్తికి ముందే స్కామ్ చేసిన ఘనత జగన్‌దేనని ఆరోపించారు. జగన్ తన ఆధీనంలోని సంస్థల ద్వారా మద్యం వ్యాపారాన్ని పూర్తిగా నియంత్రించి ప్రజలను మోసం చేశారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి బంధువు సునీల్ రెడ్డి ద్వారా దుబాయ్‌కు రూ. 2వేల కోట్లు మద్యం, డబ్బు తరలించారని ఎంపి సంచలన ఆరోపణలు చేశారు. జగన్ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందని ఆరోపించారు.సోమవారం లోక్‌సభలో సంచలన విషయాలను లావు శ్రీకృష్ణ దేవరాయలు బయటపెట్టారు. రూ. 2,000 కోట్లు ఒక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ పేరుతో సునీల్ రెడ్డి ద్వారా దుబాయ్‌కు జగన్ మళ్లించారని ఆరోపించారు. వైసీపీ హయాంలో 26 కొత్త కంపెనీలు భారీ లాభాలను పొందాయని లావు శ్రీకృష్ణ దేవరాయలు చెప్పారు. రూ. 20,356 కోట్ల విలువైన మద్యం అమ్మకాలను గోప్యంగా నిర్వహించారని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు.ప్రముఖ మద్యం బ్రాండ్లను పూర్తిగా తొలగించి, నాసిరకంగా ఉన్న కొత్త బ్రాండ్లను ప్రవేశపెట్టారని చెప్పారు. నంద్యాలలోని స్పై ఆగ్రో ఇండస్ట్రీస్ లాంటి ప్రముఖ డిస్టిలరీలను బలవంతంగా తీసుకుని, కొత్త బినామీ డిస్టిలరీలను ఏర్పాటు- చేశారని అన్నారు. తక్కువ నాణ్యత కలిగిన మద్యాన్ని ఉత్పత్తి చేయించి, వేల కోట్ల రూపాయలు అధికార పార్టీ అనుబంధ వ్యాపారస్తుల చేతికి వెళ్లేలా చేశారని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఆరోపించారు.

# ఎండిన పంట పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలి

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి



రామన్నపేట అక్షిత ప్రతినిధి

ఎండిపోయిన పంట పొలాలకు పంట నష్టం ఇవ్వాలని, ప్రతి ఎకరాకు రూ. 30 వేలు రూపాయలు ఇవ్వాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కొమ్మాయిగూడెం లో బిజెపి మండల అధ్యక్షులు బండ్ల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎండిపోయిన పంట పొలాలను సందర్శించరు.అనంతరం వారు మాట్లాడుతూ నీళ్లు లేక ఎండిపోయిన పంట పొలాలకు ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రాష్ట్రంలో వేమ్మటే అమలు చేయాలని అలాగే ధర్మారెడ్డి ఫిలాయి పెల్లి కాలువలకి నిధులు కేటాయించి తక్షణమే మరమ్మత్తులు చేసి రైతులకు నిరంతరం వ్యసాయానికి నీళ్లు అందించలన్నారు. లేని పక్షంలో రైతుల కోసం రాష్ట్రవ్యాప్త ంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేయబడతామని రైతులకు న్యాయం జరిగే వరకూ రైతు పక్షాన ఉంటూ రైతుల కోసం ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు కొరివి శంకర్, చిట్యాల మాజీ పట్టణ అధ్యక్షులు కూరెళ్ల శ్రీను, బట్టి రమేష్, మల్లికార్జున చారి, గోపగోని అశోక్,గంజి శ్రీనివాస్,రేపాక లింగస్వామి, జాల చంద్రయ్య, బెల్లీ కేశయ్య, బెజ్జంకి శివకుమార్,నోముల శ్రీనివాస్, భాషాకారుల నరేందర్ రెడ్డి, సింగు శంకర్ రెడ్డి, బోయపల్లి ప్రవీణ్, వీరమల్ల వీరేష్, గురజాల నవీన్ రెడ్డి,మచ్చ మహేష్,కంచి రమేష్,బెల్లి ముత్యాలు, ఐలాపురం అశోక్, శ్యామల గణేష్, మచ్చ సింహాద్రి,మోరే రాజయ్య,ఆకిటి యాదయ్య, ఆకిటి వేణు, బాత్క జానీ, ఎర్ర కిరణ్,తిరుపాల మల్లేష్, డాకోజి నాగరాజు, నల్లబోతు తదితరులు పాల్గొన్నారు.

## సీపీని మర్యాదపూర్వకంగా కలసిన ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్



వరంగల్

పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ గా భాద్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్ ను పబ్లిక్ ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్ సంతోషినితో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ నేరానికి పాల్పడిన నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసి బాధితులకు న్యాయం అందించాలని తెలిపారు.సిపిని కలసిన వారిలో అసిస్టెంట్ డిప్యూటీ డైరెక్టర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళీధర్ రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రవి కిరణ్, బృంద, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పావని,దుర్గ బాయి పాల్గొన్నారు.

## ఎంఎల్సికి జర్నలిస్టుల సన్మానం



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

ఎంఎల్ఏ కోటాలో ఎంఎల్సి గా ఎన్నికై సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన కేతవత్ శంకర్ నాయక్ ను మిర్యాలగూడ జర్నలిస్టు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘం నాయకులు ఖాజా హామీదొద్దిన్, యండి ఆస్లాం,కలిమెల నాగయ్యలు మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ ఎంఎల్సిగా ఎన్నిక కావడం హర్షనీయమని తెలిపారు.శంకర్ నాయక్ రానున్న రోజుల్లో మరిన్ని పదవులు పొందాలని సూచించారు.శంకర్ నాయక్ ఎంఎల్సిగా ఎంపిక కావడంతో మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధిలో ముందుంటుందని తెలిపారు.కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు యాదగిరి, మంద సైదులు,అశోక్,రమేష్ బాబు, రాజారాం, వెంకట్ తదితరులు ఉన్నారు.

## ఖమ్మంలో మైనార్టీల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

### -ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు పిసిసి మెంబర్ మహమ్మద్ జావిద్




ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం నగర ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు పిసిసి మెంబర్ మహమ్మద్ జావిద్ హాజరైనారు.ఖమ్మం నగర మైనార్టీల ఆధ్వర్యంలో సిటీ సెంట్రల్ ఫంక్షన్ హల్ లో ఇఫ్తార్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ జావిద్ మక్కాయాత్రకు వెళ్తున్న సందర్భంలో వారికి ఘనంగా మైనార్టీలు సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మైనార్టీ నాయకుల చోటా బాబా ఖమ్మం నగర కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వరరావు లకావత్ సైదులు మైనార్టీ నాయకులు ఆవాజ్ గౌస్ అబ్బాస్ బేగ్ నగర అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు మైనార్టీ లు భారీగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసారు.




# గుడిసె వాసులకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం ధర్నా

వరంగల్, అక్షిత బ్యూరో:

సిపిఎం పార్టీ. గత కొన్ని సంవత్సరాల నుండి గ్రేటర్ వరంగల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులకు మౌలిక సదుపాయాల వసతులు కల్పించాలని సోమవారం గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ నాయకులు ధర్నా చేపట్టారు,ఈ నిరసన కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు,కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్,ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా బాబు,బషీర్ మాట్లాడుతూ గ్రేటర్ ఎన్నో ఏండ్లగా నిరుపేదలైన ప్రజలు ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారనీ ప్రభుత్వాలు మారిన వారికి ఇంటి పట్టాలు, ఇంటి నెంబర్లు ఏ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు గాని అధికారులు గానీ ఇవ్వక కాలయాపన చేస్తున్నారని అందుకు గుడిసె వాసులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టమని తెలిపారు గుడిసె వాసులకు హెూల్డర్ నెంబర్ తీసేసి ఓనర్ షిప్ నెంబర్ ఇవ్వాలి వ్యక్తిగతంగా యజమాని పేరుతో ఇంటి పన్నులు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు సిసి రోడ్లు




డ్రైనేజీ కాలువలు లేక ఉన్న కాలనీలు ఎంహెచ్ నగర్ మెయిన్ రోడ్డు సమస్య పరిష్కరించాలి. మరియు ఏకశిలా నగర్,ఎన్ పిఆర్ నగర్, రఘునాథ్ నగర్,లో, ఓ,ఎస్,నగర్, కారల్ మార్క్స నగర్ లలో రోడ్డు డ్రైనేజీ మంచినీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో లింగయ్య, రవీందర్, కుమార్, యాకయ్య,పూలమ్మ,మార్తా, లచ్చమ్మ, సుజాత, శేఖర్, నగేష్, మనోహర్, సుకన్య, శారద, రమేష్, శ్రీనివాస్, ప్రభాకర్, విజయ, జహీద, సరిత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలం

### రామన్నపేట నుండి ఎన్నారం వరకు నూతన బీటీ రోడ్డును వేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య

### రెండో రోజుకు చేరుకున్న సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర

రామన్నపేట అక్షిత ప్రతినిధి

గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కరించడంలో విఫలం చెందిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు. రామన్నపేట మండల సమగ్ర అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంపై ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర రెండో రోజుకు చేరుకుంది.ఇస్కిళ్ల, కక్కిరేణి, రంగమ్మగూడెం, ఎన్నారం, కుంకుడుపాముల, తుర్కపల్లి గ్రామాల్లో సిపిఎం పాదయాత్ర బృందం పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కక్కిరేణి గ్రామంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ గ్రామాల్లో అనేక ప్రజా సమస్యలు పేరుకుపోయాయని ప్రజా సమస్యల పట్ల పాలకుల నిర్లక్ష్యం దీనికి కారణం అన్నారు. ఇస్కిళ్ల, కక్కిరేణి



మధ్య బిటి రోడ్డును పరిశీలించి గత 7 ఏండ్ల కింద వేసిన బిటి రోడ్డు మొత్తం ధ్వంసమై గుంతలమయంగా మారిందన్నారు. రోడ్డు సరిగ్గా లేక బస్సులు కనీసం ఆటోలు లేని పరిస్థితి నెలకొన్నది. దీని మూలంగా అనేక మంది పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. కక్కిరేణి గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నాస్తిరకంగా నిర్మించడంతో మెట్లు కూలిపోయి ప్రమాదంగా మారడంతో సిబ్బంది వాటర్ పెట్టడానికి బయపడుతున్నారు. అసీఫ్ నహర్ కాల్వపై 2017లో రెండు కోట్లతో నిర్మించిన వంతెన





పూర్తి అయినా ప్రారంభం కాలేదు. మంచినీటి సమస్యపై అధికార యంత్రాంగం ద్రుష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు, గన్నెబోయిన విజయభాస్కర్,వేముల సైదులు,బోడిగే రజిత, గొరిగే సోములు, మేడి గణేష్,కొమ్ము అంజమ్మ, శానగొండ రాము,పాదయాత్ర సమన్వయకర్తలు వనం ఉపేందర్, కల్లూరి నగేష్, నీల అయిలయ్య, మెట్టు శ్రవణ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివకుమార్ ఈర్లపల్లి ముత్యాలు, పుట్టల ఉదయ్ కుమార్, పల్లె సత్యనారాయణ, జలపాల లక్ష్మణ్ ఇతరులు పాల్గొన్నారు.




## ముస్లిం మైనార్టీ ఖమ్మం రూరల్ మండల జెఏసి నూతన కమిటీ ఆవిర్భావం



ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా కేంద్రం కు అతి సమీపంలో ఏర్పాటైన ఎదులాపురం మున్సిపాలిటీ ఖమ్మం రూరల్ మండలం ముస్లిం మైనార్టీల అభివృద్ధి అభ్యున్నతి వారి మౌలిక సమస్యల పరిష్కారానికి నూతనంగా ముస్లిం మైనార్టీ రూరల్ మండల జేఏసీ ఆవిర్భవించింది. అధ్యక్షులుగా మహమ్మద్ గౌస్ పాషా కార్యదర్శిగా షేక్ హుస్సేన్ కోశాధికారిగా షేక్ ఖాసిం గౌరవ అధ్యక్షులుగా మోసిన్ గౌరవ సలహాదారులుగా షేక్ జబ్బార్ సహాయ కార్యదర్శిగా షేక్ మదార్ ఉపాధ్యక్షులుగా రశీద్ జఫర్ షేక్ గౌస్ (పోలేపల్లి) పొన్నెకల్లు అబ్దుల్ రహీమ్ తెల్దారుపల్లి ఇషాక్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన జేఏసీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల పక్షాన తమ జేఏసీ చిత్తశుద్ధితో పారదర్శకంగా పనిచేస్తుందని ప్రకటించారు. ఆదివారం ఆవిర్భవించిన ఈ నూతన ముస్లిం మైనార్టీ రూరల్ మండల జెఏసి కార్యక్రమంలో సయ్యద్ సాదిక్ అలీ షేక్ నజిరుద్దీన్ అబూబకర్ మదార్ జానీ గౌస్ మౌలానా మీరా యాకూబ్ అలీ ఖలీల్ యాసీన్ రఫీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు నిత్యావసర సరుకులు అందజేసిన బిఆర్ఎస్ వార్డ్ ఇంచార్జి చింతల నాగేశ్వరరావు

కోదాడ అక్షిత ప్రతినిధి

ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసాన్ని పురష్కరించుకొని కోదాడ పట్టణంలోని 25 వ వార్డ్ ముస్లిమ్ సోదరుల రంజాన్ పండుగకు కానుకగా బియ్యం నిత్యావసర సరుకులు 25 వ వార్డు టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చింతల నాగేశ్వరరావు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముస్లిం సోదరులకు ఏ సమస్యలు వచ్చినా అండగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి




చేస్తున్నారని వారన్నారు.పవిత్ర రంజాన్ మాసంను ముస్లిమ్ సహెూదరులు భక్తి శ్రద్ధలతో, ఉపవాస దీక్షలతో జరుపుకొని, ఆ అల్లా ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు...ఈ కార్యక్రమంలో వార్డ్ పెద్దలు ఉప్పతల కోటేశ్వర రావు, ఓర్సు దుర్గా రావు,బత్తుల ఉపేందర్, తిరుమల కొండ వెంకటస్వామి, వార్డ్ యూత్ అధ్యక్షుడు వేముల కోటేష్, ముస్లిమ్ పెద్దలు లాల్ మహ్మద్, మహబూబ్ పాష, ఖాశీ, మల్సూర్ తదితరులు పాల్గోన్నారు




www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# న్యాయబద్ధంగా పునర్విభజన ప్రక్రియ

2026వ సంవత్సరం సమీపిస్తున్న కొద్దీ పార్లమెంటు, అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన సమస్య ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ వివాదాస్పదంగా మారుతున్నది. నియోజక వర్గాలను స్తంభింపచేసిన గడువు ముగిసే సంవత్సరం ఇదే. 2026 తర్వాత నిర్వహించే తొలి జనాభా లెక్కలతో తదుపరి దఫా పునర్విభజన తప్పక చేపట్టవలసి వుంటుంది. 1976 ఎమర్జెన్సీలో ఆమోదించిన 42వ రాజ్యాంగ సవరణ ఈ విధంగా స్తంభింప చేయాలని తొలుత నిర్ణయించింది. తరువాత వాజ్‌పేయి హయాంలో ఈ స్తంభనను 2026 వరకూ పొడిగించారు.నియోజకవర్గాల పునర్విభజనలో రెండు అంశాలున్నాయి. 1. ప్రతి పదేళ్లకోసారి జరిగే జనాభా లెక్కల తర్వాత అక్కడ నమోదైన జనాభాను జాతీయ జనాభాతో పోల్చి ఆ నిష్పత్తి ఆధారంగా ప్రతి రాష్ట్రానికి వచ్చే పార్లమెంటరీ సీట్ల సంఖ్య, అలాగే అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్యను పున:పరిశీలన చేయడం. 2. జనాభా రీత్యా సాపేక్షంగా సమాన స్థాయిలో వుండేలా పార్లమెంటరీ అసెంబ్లీ నియోజకవర్గాల ప్రాదేశిక సరిహద్దులను పున:నిర్ణయించడం.

దక్షిణాది రాష్ట్రాల అభ్యంతరం 1976 రాజ్యాంగ సవరణ, తత్పర్యవ సానంగా వాజ్‌పేయి ప్రభుత్వం 2001లో చేసిన సవరణ కారణంగా 1981, 1991, 2001 దశాబ్దాల జనాభా లెక్కల తర్వాత పునర్విభజన కమిషన్లేవీ ఏర్పాటు కాలేదు. ఈ స్తంభన 2026తో ముగుస్తుంది గనక రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఈ సమస్య ముందుకొచ్చింది. తాజా జనాభా ఆధారంగా పునర్విభజన జరిపితే దక్షిణాది రాష్ట్రాలు పార్లమెంటులో రాజకీయ ప్రాతినిధ్యం తగ్గి పోతుందనేది ఇక్కడ ప్రాథమికంగా వస్తున్న అభ్యంతరం.రాష్ట్రాల జనాభా పెరుగుదల రేట్లలో




హెచ్చు తగ్గులే ఈ వ్యత్యాసానికి కారణం అవుతున్నాయి. కొన్ని రాష్ట్రాలు సమర్థవంతమైన జనాభా నియంత్రణ చర్యలతో పెరుగుదల రేట్లు బాగా తగ్గించగలిగాయి. అదే సమయంలో కొన్ని రాష్ట్రాలలో ఇది చెప్పుకోదగినంతగా పెరిగింది. దీని ఫలితమేమంటే జనాభాను అదుపు చేయడంలో జయప్రదమైన రాష్ట్రాలకు శిక్ష విధించబడుతుంది. మరో వంక ఆ పని చేయని వాటికి ఎక్కువ సీట్లను బహూకరించి నట్లవుతుంది. పంజాబ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు కూడా కొన్ని సీట్లు కోల్పోతాయని అంచనా వేస్తున్నారు. జనాభా నియంత్రణకు నాయకత్వం వహించిన దక్షిణాది రాష్ట్రాలు పునర్విభజనకు జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవడాన్ని అందుకే వ్యతిరేకిస్తున్నాయి.

### పెరుగుదల దామాషా?

మీడియాలో కథనాలు వస్తున్నట్టుగా మొత్తం లోక్‌సభ సీట్ల సంఖ్యను ఇప్పుడున్న 543 నుంచి 848కి పెంచినా జనాభా ప్రాతిపదికన అయితే అయిదు దక్షిణాది రాష్ట్రాలకు 40 సీట్లు మాత్రమే పెరుగుతాయి. అదే మరోవైపున ఉత్తరప్రదేశ్ ఒక్కదానికే 63 సీట్లు, బీహార్‌కు 39 సీట్లు పెరుగుతాయి. ఈ విధంగా సీట్ల పంపిణీలో ఈ అసమానతలనే దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి.తాజా జనాభా లెక్కల ప్రాతిపదికన పునర్విభజన ప్రక్రియ చేపట్టడం పట్ల వ్యక్తమవుతున్న ఈ వ్యతిరేకతకు సమాధానం గానే కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ ఏ దక్షిణాది రాష్ట్రానికీ సీట్లు తగ్గబోవనీ పైగా నిష్పత్తి సూత్రంతో పెరుగు తాయనీ పేర్కొన్నారు. అయితే ఈ ప్రకటన కూడా అస్పష్టమైందిగానే వుంది. ఎందుకంటే నిష్పత్తి సూత్రం ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం తీసుకుంటారా లేక ప్రస్తుత సీట్ల నిష్పత్తి ప్రకారమా అనే స్పష్టత లేదు. జనాభా ప్రకారమే అయ్యేట్టయితే అప్పుడు ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లలో నిష్పత్తికి మించి వాటా వస్తుంది.

### రెండు ప్రత్యామ్నాయాలు

ప్రస్తుత పరిస్థితిలో అనుసరించదగిన అత్యుత్తమ పద్ధతి ఏమంటే ప్రస్తుతం ఒక్కో రాష్ట్రానికి వున్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా పెంపుదల చేయడం. దీనివల్ల ప్రజలకు ప్రాతినిధ్యం వహించేందుకు మొత్తం సీట్ల సంఖ్య పెంచడంతో పాటు రాష్ట్రాల మధ్యలో ప్రస్తుతం వున్న సీట్ల నిష్పత్తిని కాపాడినట్లవుతుంది. జనాభా పెరుగుదల ప్రకారంగాక ఇప్పుడున్న సీట్ల కేటాయింపు మేరకే ప్రతి రాష్ట్రం అదనంగా సీట్లు పొందుతుంది.ఉదాహరణకు మొత్తం సీట్లు 800కు పెంచితే అప్పుడు తమిళనాడుకు వున్న 39 స్థానాలకు మరో 18 తోడై 57కు చేరుతుంది. ఆ విధంగా మొత్తం సీట్ల సంఖ్యలో ఇప్పుడున్న నిష్పత్తి అలాగే వుంటుంది. ఇదే ఫార్ములా ప్రకారం చేస్తే కేరళకు తొమ్మిది సీట్లు ఎక్కువగా పెరిగి 29కి చేరతాయి. ఇప్పుడు 80 స్థానాలున్న ఉత్తరప్రదేశ్‌కు 38 పెరిగి 118 అయితే%ూా%25 సీట్ల పెంపుతో బీహార్‌కు 79 అవుతాయి. ఇవి ఇప్పుడు వాటికి వున్న దామాషా కొనసాగింపే అవుతాయి. కనుక మరింత మెరుగైన ప్రాతినిధ్యం కోసం మొత్తం సీట్ల సంఖ్యను పెంచే సందర్భంలో ఏ రాష్ట్రం కూడా వున్న సీట్లను కోల్పోకుండా చూసినట్లు అవుతుంది. ఏమైనా ఈ పద్ధతిపై ఏకాభిప్రాయం కుదరని పక్షంలో వుండే ఒకే ఒక ప్రత్యామ్నాయం పునర్విభజన ప్రక్రియను మరో పాతికేళ్లు వాయిదా వేయడమే.ఈ సమస్య చర్చించేందుకూ ఒక ఉమ్మడి వైఖరికి వచ్చేందుకుగాను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మార్చి 22న దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులూ పంజాబ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ నుంచి ప్రధాన పార్టీలనూ ఆహ్వానించారు. ఈ సంయుక్త సమావేశంలో తీసుకునే వైఖరితో పునర్విభజన సమస్యకు పరిష్కారం వేగం పుంజుకోవాలి.

## సిసి రోడ్డు వేయాలని ఎండల్లో మహిళల నిరసన



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని ఏడవ వార్డుకు చెందిన మహిళలు సిసి రోడ్డు వేయాలని ఎండలో నిల్చొని నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. ఏడవ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌ఆర్ఈజీఏ నిధులతో సీసీ రోడ్డు వేయాలని గత రెండు సంవత్సరాల క్రితమే గ్రామపంచాయతీలో తీర్మానం చేశారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ముత్యాల గ్రామానికి సిసి రోడ్లుమంజూరు అయినా కూడా మా ఏడవ వార్డులో సిసి రోడ్డు వేయకుండా? వేరే వార్డులో సీసీ రోడ్డు వేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు .ఈ మధ్య జరిగిన ఎన్నికల్లో మా వార్డు యువకులు కొందరు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పాల్గొని వారి కుటుంబాలందరితో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేయించారని, కక్షతో మా వార్డుకు అభివృద్ధి జరగకుండా కొందరు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామంలో పార్టీల విభేదాలు లేకుండా గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడాలని గ్రామ నాయకులను కోరారు, ఈ విషయంపై మండల నాయకులు పునరాలోచించి మా వార్డుకు సీసీ రోడ్డును వేసిన తర్వాతనే, మా కింది వార్డుకు వేయాలని డిమాండ్ చేసినారు. లేనిపక్షంలో రేపు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరపున ఎవరు ప్రచారానికి వచ్చిన మా ఏడవ వార్డుకు రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో.. పండుగ పరుశరాములు, వడ్లూరి కనకచారి, కర్ణకంటి లత, వడ్లూరి భాగ్యమ్మ, పండుగ పద్మ, యాడారం మధురమ్మ, వడ్లూరి భావన, దారోజు రజిత, యాడారం దేవేంద్ర, కందోజు లక్ష్మి, వడ్లూరి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని అమలు చేయాలి,

**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**



దేవరకొండ పట్టణ కేంద్రంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు న్యాయవాది ఇజ్రాయేల్ పై దాడి చేసి చంపిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ అడ్వొకెట్ ప్రొటాక్షన్ యాక్ట్ ను వెంటనే అసెంబ్లీలో అమోధించి న్యాయవాదుల కుటుంబాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు.న్యాయాన్ని రక్షించే న్యాయవాదులను ఇలా దారుణంగా హత్య చెయ్యడం ఎంతవరకు సమన్వయమనీ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి న్యాయవాదులకు రక్షణ కలిపించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నిమ్మికంటి రామశంకర్,గట్టు ఇంద్రవరప్రసాద్, మాడెం రాములు,మహమ్మద్ ముస్తాక్,దుర్గ,రవి,ఎర్ర కృష్ణ, కొమ్ము రాజశేఖర్,వస్కుల శ్రీనివాస్,కోరే కిషన్,మంటిపల్లి యాదయ్య,బొడ్డు ఆంజనేయులు, జాటావత్ రమేష్,రాజ్ కుమార్, లత,పాల్గొన్నారు.

## క్రీడాకారుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నడిగూడెం గ్రామానికి చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు, డివిఎంసిసి టీం సభ్యులు మునగలేటి వెంకన్న కుటుంబ సభ్యులకు డివిఎంసిసి క్రికెట్ క్రీడాకారులు 24 వేల రూపాయల ఆర్థిక సహాయంను ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో మృతుడి నివాసంలో జరిగిన దిశ దన కర్మలో మాజీ సర్పంచ్, సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు దున్న సుధాకర్, డివిఎంసిసి వ్యవస్థాపకులు దున్న శ్రీనివాస్ లు క్రీడాకారులతో కలిసి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ మృతుడు వెంకన్న డివిఎంసిసి క్రికెట్ జట్టు క్రీడాకారుడుగా ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా అనేక పోటీలలో పాల్గొని మంచి బౌలర్ గా పేరు సంపాదించుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు చక్రవర్తి, దున్న సురేష్, పాతకోట్ల నాగరాజు, పల్లపు నాగేశ్వరరావు, పాతకోట్ల ప్రకాష్, కలకొండ సృజన్, ఏపూరి సుధీర్ కుమార్,దున్నా ప్రవీణ్,పాతకోట్ల రవి, గ్రామస్తులు దున్నా లింగయ్య,వల్లెపు శ్రీను, దేవరంగుల వీరన్న, పల్లపు తిరుమలేష్, కుటుంబ సభ్యులు అజయ్, విజయ్, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## మెంచు చక్రయ్య గౌడ్ హత్య కేసులో 13 మంది నింధుతుల అరెస్ట్.

### జిల్లా ఎస్పీ నరసింహ

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**



ఈనెల 17 వ తేదీన నూతనకల్ పోలీస్ స్టేషన్ పరిధి మిర్యాల గ్రామంలో జరిగిన మెంచు చక్రయ్య గౌడ్ హత్యకు సంభందించి 13 మంధిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. సూర్యాపేట డి ఎస్ పి రవి, తుంగతుర్తి సర్కిల్ సీఐ శ్రీను, నూతనకల్,ఎస్ ఐ మహేందరనాథ్ లతో కలిసి జిల్లా పోలీసు కార్యలయం నంధు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 17 వ తేదీన నుతనకల్ మండలం మిర్యాల గ్రామంలో సాయంత్రం సమయంలో సుమారు 4:30 నుండి 5 గంటల సమయంలో గ్రామ పెద్ద గా ఉన్న మెంచు చక్రయ్య గౌడ్ ను అదే గ్రామానికి చెందిన దుండగులు కర్రలు, మారణ ఆయుదాలతో దాడి చేసి అత్యంత పాశవికంగా హత్యచేయడం జరిగినది. దీనిపై నూతనకల్ పోలీస్ స్టేషన్ నందు హత్యకేసు నమోదు చేశాం. దీనికి సంభందించి సూర్యాపేట జిల్లా పోలీసులు, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు చాలా సీరియస్ గా తీసుకోవడం జరిగినది. దీనిలో భాగంగా నేరానికి పాల్పడిన వారిని పట్టుకోవడం కోసం ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ రోజు అనగా 24-03-2025 రోజున ఉదయం తుంగతుర్తి పరిధిలో వాహనాలు తనికి చేస్తుండగా మెంచు చక్రయ్య హత్యలో పాల్గొన్న వ్యక్తి ని, హత్యకు కుట్ర పన్నిన సొంత కుటుంభ సబ్యులైన అల్లుడు %ూా%1 కనకటి వెంకన్న అలియాస్ వెంకటేశ్వర్లు, వెంకన్న భార్య %ూా%-20 సునీత తో కలిపి మొత్తం 13 మందిని ఆధుపులోకి తీసుకోవడం జరిగినది. వీరిని విచారించగా హత్యకు ఎలా పథకం పన్నారు, ఎలా హత్య చేశారు అనేది స్వచ్ఛందంగా ఒప్పుకున్నారు. దీనిని కేసు దర్యాప్తు లో నమోదు చేయడం జరిగినది. ప్రదానంగా ఈనెల 13 వ తేదీన గ్రామ బొడ్డురాయి మహొూత్సవం సందర్భంగా అందరూ కలిసి చక్రయ్య హత్యకు పన్నాగం పన్నారు, గ్రామంలో అన్నీ కార్యకలాపాల్లో చక్రయ్య ఆదిపత్యం కొనసాగుతున్నది, మనకు అడ్డువస్తున్నాడు అని అడ్డుతప్పించాలని నిర్ణైంచుకున్నారు. మిర్యాల గ్రామానికి చెందిన చక్రయ్య గత 30, 40 సంవత్సరాలుగా గ్రామంలో గ్రామ పెద్దగా చలామణి అవుతూ గ్రామ సర్పంచి గా పని చేశాడు, తన మూడవ కూతురుని కూడా సర్పంచ్ చేసినారు, అల్లుడు కనకటి వెంకన్న ను పిఏసిఎస్ చైర్మెన్ చేశారు. ఒక కుటుంభ సబ్యులుగా కలిసి ఉంటూ, కనకటి వెంకన్న పిఏసిఎస్ చైర్మెన్ అయిన్నప్పటి నుండి వెంకన్న నూతనకల్ మండలంలో తన ఆధిపత్యాన్నికొనసాగిస్తున్నాడు. గ్రామంలో మెంచు చక్రయ్య ఆదిపత్యం ఉండడం వెంకన్న వర్గీయులు సహించలేక పోయారు, వ్యతిరేకంగా ఒక గ్రూపు గా ఏర్పడ్డారు. ఇలా వారి మధ్య మనస్పర్ధలుకొనసాగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల అనంతరం 2023 సం.లో మెంచు చక్రయ్య కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాడు, 2024 సం.లో కనకటి వెంకన్న కాంగ్రెస్ లోకి వచ్చారు, అయినప్పటికి చక్రయ్య ఆధిపత్యం కొంసాగిస్తున్న చక్రయ్యను అడ్డు తొలగించి నిర్ణైంచుకున్నారు. ఈ నెల 13 వతేదీన జరిగిన బొడ్రాయి ఉత్సవాలు దీనికి ఆజ్యం పోశాయి. గతంలో చూస్తే గతంలో %ూా%1 కనకటి వెంకన్న ఆధీనంలో ఉత్సవాలు జరిగేవి, చక్రయ్య ఈ సారి ఉత్సవాలను తన అధ్వర్యంలో జరపాలని బహిరంగంగా ప్రకటించిన దానిని తట్టుకోలేక చక్రయ్యను అడ్డుతొలగించాలని కనకటి వెంకన్న గ్రూప్ సభ్యులు అందరినీ పురామచి మీరు ప్రత్యక్షంగా పాల్గొనాలని పరోక్షంగా సహకారం అందిస్తానని వెంకన్న తెలిపినారు. ఏ1, తన కుటుంబ సభ్యులు మరియు తన అనుచరులతో తన మామ మృతుడు మెంచు చక్రయ్యను చంపడానికి తన ఇంటి వద్ద పథకం పన్ని తన పథకం లో భాగంగా 17.3.2025 రోజున తన అనుచరులైన 1కనకటి శ్రవణ్ 2కనకటి లింగయ్య 3 కనకటి ఉప్పలయ్య 4 కనకటి శ్రీకాంత్ 5 గంధసిరి వెంకటేష్ 6పెద్దింటి మధు 7 పెద్దింటి గణేష్ ల పురమాయించి ప్రతిరోజూ తన వ్యవసాయ పొలానికి వెళ్ళి వస్తున్న చక్రయ్యను అడ్డగించి ఆయుదాలు మరియు వెదురు కర్రలతో అతి కిరాతకంగా హత్య చేశారు. ఇది అంతా దూరంగా చెట్ల పొదల్లో ఉండి గమనిస్తున్న కనకటి వెంకన్న, చక్రయ్య చనిపోయాడు అని నిర్ధారించుకుని అక్కడి నుండి అందరూ పారిపోయారు. నేరం చేసేటప్పుడు మొబైల్ ఫోన్స్ వాడితే దొరికిపోతామని గ్రహించి ఫోన్ లు అన్నీ స్విచాఫ్ చేసి కొత్త ఫోన్ లు కొత్త నంబర్ లు తీసుకుని నేరానికి పాల్పడ్డారు. తెలిసిన నేబర్లుపేపర్, మీదరాసుకున్నారు, పేపర్ను స్వాదినం చేసుకున్నాం.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# ధోనీని స్లెడ్జ్ చేసిన దీపక్ చాహర్..

## తన దైన శైలిలో రిప్లై ఇచ్చిన ధోనీ



**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ 2025లో ఆదివారం ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజ బ్యాటర్ ఎంఎస్ ధోనీని ముంబై ఇండియన్స్ పేసర్ దీపక్ చాహర్ స్లెడ్జ్ చేయాలని చూశాడు. అతను బ్యాటింగ్ కు వచ్చిన సమయంలో సిల్లీ మిడాఫ్ లో నిలబడి, చప్పట్లు చరుస్తూ దీపక్ అత్యుత్సాహం ప్రదర్శించాడు. అదే విధంగా ఏదో మాట్లాడుతూ.. చిన్నగా స్లెడ్జింగ్ చేసినట్లు అనిపించింది. దీంతో చెన్నై స్టేడియం మొత్తం హోరెత్తిపోయింది. అయితే అప్పటికే చెన్నై విజయం ఖాయం అయిపోవడంతో తను సరదాగానే ఇలా చేస్తున్నట్లు అందరికీ అర్థం అయింది. ఇక ఈ మ్యాచ్ లో ధోనీ రెండు బంతులాడి పరుగలేమీ చేయలేదు. మరో ఓపెనర్ రచిన్ రవీంద్ర సిక్సర్ తో మ్యాచ్ ను ముగించాడు. మ్యాచ్ ముగిశాక ప్లేయర్లు కరచాలనం చేసేటప్పుడు అత్యుత్సాహం ప్రదర్శించిన చాహర్ కు తన దైన శైలిలో రిప్లై ఇచ్చాడు. తాజాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. అభిమానులు తమకు తోచిన కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లు చేస్తున్నారు. ప్లేయర్లు కరాచలనం చేసేటప్పుడు తన దగ్గరికి వచ్చిన చాహర్ ను చూసి నవ్వుతూ, తన బ్యాట్ తో వెనకాల ధోనీ ఒక్కటిచ్చాడు. ఈ సీన్ అక్కడున్న వారిని పులకరింప చేసింది. నిజానికి ధోనీ, చాహర్ మధ్య గురు శిష్యుల అనుబంధం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. అనామకంగా ఉన్న చాహర్ ను సీఎస్కేలోకి తీసుకుని, తనని మేటి పేసర్ గా మలిచాడు ధోనీ. అతని శిక్షణలో రాటు దేలిన చాహర్.. ఏకంగా టీమిండియాలోకి అరంగేట్రం చేశాడు. ఇప్పుడు ముంబైకి ప్రధాన పేసర్లలో ఒకడిగా మారాడు. ఐపీఎల్లో ముంబో మరో చెత్త రికార్డును మూటగట్టుకుంది. సీజన్ తొలి మ్యాచ్ ను వరుసగా 13వ సారి ఓడిపోయిన జట్టుగా నిలిచింది. ఎప్పుడో 2012లో సీజన్ తొలి మ్యాచ్ ను గెలిచిన ముంబై, ఆ తర్వాత ఆడిన ప్రతి తొలి మ్యాచ్ ఓడిపోతూ వస్తోంది. ఈ మ్యాచ్ లో కెప్టెన్ మారిన ముంబై రాత మారలేదు. కొత్త సారథి సూర్య కుమార్ యాదవ్ సైతం జట్టును గెలిపించలేక పోయాడు. ఇక ఐపీఎల్లో ముంబైపై చెన్నై ఆధిపత్యం కొనసాగుతోంది. కరోనా తర్వాత ఆడిన ఏడు మ్యాచ్ ల్లో ఆరింటిలో చెన్నై విజయం సాధించింది. దీంతో ఈ సీజన్లో సొంతగడ్డపై ఆడిన తొలి మ్యాచ్ లో విజయం సాధించిన రెండో టీమ్ గా నిలిచింది.

# ఇషాన్ కిషన్‌కు గాయం

## రాబోయే మ్యాచ్‌లలో ఆడతాడా?

**అక్షిత ప్రతినిధి :**

ఆదివారం జరిగిన మొదటి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలి విజయాన్ని అందుకుంది. రాజస్థాన్ రాయల్స్ బౌలర్ల తుక్కు రేగొట్టింది. అయితే ఈ మ్యాచ్‌కు సంబంధించిన ఓ వీడియో మాత్రం ఎస్ఆర్‌హెచ్ ఫ్యాన్స్‌ను కంగారు పెట్టిస్తోంది. ఈ మ్యాచ్‌లో సెంచరీ చేసి కదంతొక్కిన ఇషాన్ కిషన్ గాయపడి కిందపడి గిలగిల కొట్టుకుంటున్న వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఆ గాయంతో ఏమైనా చేస్తుందా అని టెన్షన్ పడుతున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ 44 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయంలో ఇషాన్ కిషన్‌దే కీలక పాత్ర. ఇషాన్ కిషన్ 47 బంతుల్లో నాటౌట్‌గా 106 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 6 సిక్సర్లు బాదాడు. అయితే ఇదే మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ ఇషాన్ కిషన్ బౌండరీ వద్ద గాయపడ్డారు. రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్స్‌లోని 18వ ఓవర్‌లో జరిగిందీ ఘటన. ఇషాన్ కిషన్ బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న టైంలో గాయపడ్డారు. బంతిని ఆపేందుకు యత్నించాడు. బంతి మాత్రం బౌండరీ దాటేసింది. కానీ ఇషాన్ కిషన్ నొప్పితో బాధపడుతున్నట్లు కనిపించాడు. గాయపడిన తర్వాత, మళ్ళీ ఫీల్డింగ్ కోసం మైదానంలోకి తిరిగి రాలేదు. బౌండరీ ఆపేందుకు ట్రై చేసి గాయపడిన ఇషాన్ కిషన్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బౌండరి ఆపలేకపోయినా మోకాలికి గాయమైన సంగతి అందులో స్పష్టంగా కనిపిస్తోంది. బాధతో కుంటుతూ నడిచే వీడియోను షేర్ చేస్తూ ఏమైందని ఫ్యాన్స్ ఆరా తీస్తున్నారు. ఇషాన్ కిషన్ గాయం తీవ్రం కాకూడదని సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు యాజమాన్యం, అభిమానులు ఆశిస్తున్నారు.సన్‌రైజర్స్ హైదరాబాద్ రాజస్థాన్ రాయల్స్‌ను 44 పరుగుల తేడాతో ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 286 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఇషాన్ కిషన్ 47 బంతుల్లో 106 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ట్రావిస్ హెడ్ 31 బంతుల్లో 67 పరుగులు చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇచ్చిన 286 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు వచ్చిన రాజస్థాన్ రాయల్స్ జట్టు 20 ఓవర్లలో 6 వికెట్లకు 242 పరుగులే చేయగలిగింది. రాజస్థాన్ రాయల్స్ తరపున ధ్రువ్ జురెల్ 35 బంతుల్లో 70 పరుగులు చేశాడు. సంజు సామ్సన్ 37 బంతుల్లో 66 పరుగులు చేశాడు. హెట్‌మైర్ 23 బంతుల్లో 42 పరుగులు చేశాడు.

# ఐపీఎల్ 2025లో కొత్త వివాదం

## క్రికెటర్ పై హర్భజన్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు

## ప్యానెల్ నుంచి తప్పించాలని డిమాండ్

ఐపీఎల్ 2025లో కొత్త వివాదం తలెత్తింది. సీఎస్కే - ముంబయి మ్యాచులో కామెంటేటర్ గా వ్యవహరించిన టీమిండియా మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారీ తీశాయి. భజ్జీ జాత్యహంకార వ్యాఖ్యలు చేశాడని క్రికెట్ అభిమానులు ఆరోపిస్తూ.. అతడిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. అతడిని కామెంటేటరీ ప్యానెల్ నుంచి తప్పించాలని డిమాండ్లు చేస్తున్నారు. గత కొద్ది కాలంగా ఆటకు దూరంగా ఇంగ్లాండ్ స్టార్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్.. ఐపీఎల్ తాజా సీజన్ లో అడుగుపెట్టాడు. అయితే ఈ రాజస్థాన్ బౌలర్.. సన్‌రైజర్స్ బ్యాటర్ల దెబ్బకు విలవిలలాడాడు. నాలుగు ఓవర్ల ఫుల్ స్పెల్ వేసిన అతడు.. తొలి ఓవర్ లోనే 23 పరుగులు సమర్పించుకున్నాడు. ఆ తర్వాత 12, 22,23.. ఇలా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. తద్వారా 76 పరుగులతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త గణాంకాలు నమోదు చేశాడు. దీంతో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్ పై విమర్శలు వచ్చాయి.అయితే ఇదే సమయంలో జోఫ్రా అర్చర్ బౌలింగ్ ను ఉద్దేశిస్తూ మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కాంట్రవర్సీ కామెంట్స్ చేశాడు. మ్యాచ్ సమయంలో ఆర్చర్‌ను 'కాలీ ట్యాక్సీ'తో పోల్చాడు. లండన్‌లో కాలీ (బ్లాక్ కలర్) ట్యాక్సీల మీటర్లలాగా.. ఆర్చర్ మీటర్ కూడా ఈ రోజు పెరిగిపోతోంది అని కాస్త ఘాటు వ్యాఖ్యలు చేశాడు. దీంతో ఈ కామెంట్స్ వివాదాస్పదంగా మారింది. ఇది విన్న క్రికెట్ అభిమానులు.. భజ్జీ జాత్యహంకార వ్యాఖ్యలు చేశాడని ఆరోపిస్తున్నారు. కామెంట్రీ ప్యానెల్ నుంచి హర్భజన్‌ను సస్పెండ్ చేయాలని అంటున్నారు. చూడాలి మరి ఈ ఆరోపణలపై హర్భజన్ సింగ్ ఎలా స్పందిస్తాడో..



# కష్టాల్లో ఐటీ పరిశ్రమ..

## వృద్ధి అవకాశాలు అంతంత మాత్రమే

## అమెరికా ఆర్థిక పరిస్థితుల ప్రభావం

## వెంటాడుతున్న టారిఫ్ భయాలు

## వ్యయ నియంత్రణ దిశగా క్లయింట్లు

## దేశీయ సంస్థల లాభాలకు గండి

**బెంగళూరు, అక్షిత ప్రతినిధి :**

: భారతీయ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) కంపెనీలకు వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) కష్టాలేనన్న అభిప్రాయాలు పరిశ్రమ విశ్లేషకుల నుంచి గట్టిగా వినిపిస్తున్నాయి. నిజానికి ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా పేలవమైన ప్రదర్శనను ఇచ్చిన రంగాల్లో ఐటీ రంగం కూడా ఒకటిగా ఉన్నది. ఈ క్రమం లో ఇండస్ట్రీ అనలిస్టుల అంచనాలు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటుండగా, ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ యాక్సెంచర్ త్రైమాసిక నివేదిక కూడా ఆ అంచనాలకు బలం చేకూరుస్తున్నది. తాజాగా విడుదలైన ఈ రిపోర్టులో ఐటీ కంపెనీల కస్టమర్లు వ్యయ నియంత్రణ దిశగా వెళ్తున్నారని, దీంతో మున్ముందు ఐటీ ప్రాజెక్టులకు డిమాండ్ అంతంతేనని యాక్సెంచర్ పేర్కొన్నది మరి.

### అమెరికాలో ఆగమాగం

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెద్దన్నగా భావించే అగ్రరాజ్యం అమెరికాలో ఇప్పుడు గందరగోళ పరిస్థితులే నెలకొన్నాయి. ఎన్నో అంచనాల నడుమ అధ్యక్ష పీఠం ఎక్కిన డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలే ఇందుకు కారణమన్న అభిప్రాయాలు అంతటా వినిపిస్తుండటం గమనార్హం. ఆయా దేశాలపై ప్రతీకార సుంకాలకు పట్టుబడుతున్న ట్రంప్.. అందుకు డెడ్‌లైన్ కూడా పెట్టుకున్నారు. వచ్చే నెల నుంచి భారత్, చైనాసహా ఐరోపా, ఇతర దేశాలపై అధిక సుంకాలుంటాయని ఇప్పటికే తెగేసి చెప్పిన విషయం తెలిసిందే. కానీ ఇది అమెరికా జీడీపీలో మందగమనానికి దారితీస్తున్నది. ట్రంప్ చర్యలతో అమెరికాలోకి దిగుమతయ్యే వస్తూత్పత్తుల ధరలు పెరుగుతాయన్న గుబులు అక్కడివారిలో పట్టుకున్నది. ఈ పరిణామం మార్కెట్‌లో కొనుగోలు శక్తిని బలహీనపరుస్తుండగా.. కంపెనీల పెట్టుబడులు, ఖర్చులనూ పునరాలోచనలో పడేస్తున్నది. భారతీయ ఐటీ కంపెనీల ఆదాయంలో మెజారిటీ వాటా అమెరికా మార్కెట్ నుంచే వస్తుందన్న సంగతి విదితమే. దీంతో అక్కడి క్లయింట్లు తమ బడ్జెట్‌ను తగ్గిస్తుండటం.. ఇండియన్ ఐటీ సంస్థల కొత్త ప్రాజెక్టులను దెబ్బతీస్తున్నది. యాక్సెంచర్ తాజా నివేదికలోనూ ఇవే సంకేతాలున్నాయి.

### కొలువులకు కోతలు

ఆదాయానికి తగ్గట్టు ఐటీ కంపెనీలు తమ ఖర్చులనూ తగ్గించుకునే పనిలో పడుతున్నాయి. ఇప్పటికే కొత్త నియామకాల విషయంలో ఆచితూచి అడుగులేస్తున్న ఆయా సంస్థలు.. అమెరికా, ఐరోపా మార్కెట్లలో వ్యాపారం తగ్గిపోతే ఉన్న ఉద్యోగులనూ తొలగించేస్తాయన్న అంచనాలు ఇప్పుడు బయలుదేరుతున్నాయి. ఈ ఏడాదిలో భారతీయ ఐటీ సూచీ 15.3 శాతం పడిపోవడం కూడా పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది. 2022 జూన్ నుంచి ఇదే అత్యంత ప్రతికూల త్రైమాసికమని ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్‌టెక్ వంటి అగ్రశ్రేణి కంపెనీలపై అమెరికా పరిణామాల ప్రభావం ఎక్కువగా ఉంటున్నది. అమెరికా వీసా నిబంధనల కఠినతరం కూడా ఐటీ ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నది. బలపడుతున్న రూపీ కూడా ఐటీ లాభాలకు గండి కొడుతున్నది. మొత్తానికి వచ్చే ఏడాది కాలం ఐటీ సంస్థలకు గడ్డు కాలమేననిపిస్తున్నది.





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# కిలో బంగారం ఉంటే ఓ ప్రైవేట్ జెట్‌నే సొంతం చేసుకోవచ్చా?

## 2040 నాటికి ధరలపై నిపుణుల అంచనాలు

**న్యూఢిలీ అక్షిత ప్రతినిధి :**

కిలో బంగారం ఉంటే ఓ ప్రైవేట్ జెట్‌నే సొంతం చేసుకోవచ్చా? అంటే అవుననే చెప్తున్నారు మార్కెట్ నిపుణులు. అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడూ 'గోల్డ్ ఈజ్ ఎవర్‌గ్రీన్' అనే అంటున్నారు మరి. కాలం గడుస్తున్నకొద్దీ కనకం ఏ రీతిలో మెరిసిపోయిందో లెక్కలతోసహా గుర్తుచేస్తున్నారు. ఈ క్రమంలోనే 1990లో కిలో పసిడి ధర.. మారుతీ 800కు సమానమని, అలాగే 2000లో మారుతీ ఎస్టీమ్, 2005లో ఇన్నోవా, 2010లో ఫార్చునర్ రేట్లకు సమానంగా పెరిగిందని వివరిస్తున్నారు. ఇక 2019లో కేజీ పుత్తడికి వెచ్చించే సొమ్ముతో బీఎండబ్ల్యూ ఎక్స్1ను సొంతం చేసుకోవచ్చన్న ఎక్స్‌పర్ట్స్.. 2040కల్లా ఏకంగా ఓ ప్రైవేట్ జెట్‌ను కొన్నా ఆశ్చర్యపోనక్కర్లేదని అంచనా వేస్తుండటం గమనార్హం. అంటే మరో 15 ఏండ్లలో కిలో బంగారం ధర భారత్‌లో రూ.20 కోట్లపైనేనని, తులం రూ.20 లక్షలమీదేనని చెప్పకనే చెప్తున్నారు.

### ఫ్యూచర్ మార్కెట్‌లో..

అంతర్జాతీయంగా గోల్డ్ ఫ్యూచర్స్ మార్కెట్‌లో ఔన్స్ మునుపెన్నడూ లేనివిధంగా 3,065.09 డాలర్లు పలికింది. ఇదే క్రమంలో దేశీయ మార్కెట్‌లో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత)ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.91,950గా నమోదైంది. దేశ, విదేశీ ప్రతికూల ఆర్థిక పరిస్థితులు, ఉద్రిక్తతలు, వాణిజ్య యుద్ధం వంటివి మదుపరులను స్టాక్ మార్కెట్ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణలకు ప్రోత్సహిస్తున్నాయి. పెట్టుబడుల రక్షణార్థం బంగారంపైకి మళ్లిస్తుండటంతో ధరలు పైపైకే వెళు తున్నాయి. సెంట్రల్ బ్యాంకుల పసిడి కొనుగోళ్లు ఇందుకు దోహదం చేస్తున్నాయి.

# ఆస్తి పన్ను వసూలులో రోజుకో వింతలు

మిర్యాలగూడ, మార్చి 24 అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణంలో ఆస్తి పన్నుల వసూలు కార్యక్రమం రోజుకో వింతలు చోటు చేసుకుంటున్నాయి. మాజీ మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తండ్రి పేర ఉన్న ఇంటి నెంబర్ 6-319/ఎ రూ. 89,000లు బకాయి ఉన్నారని రెడ్ నోటీసు ఇచ్చేందుకు మునిసిపల్ సిబ్బంది వెళ్లగా తీసుకోవడానికి నిరాకరించడంతో ఇంటి గోడకు అతికించి వెళ్లారు. అదేవిధంగా గత రెండు నెలలుగా పాత బకాయి చెల్లించాలని మౌఖికంగా, రెడ్ నోటీసులు స్పందించని మినామహిళా ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఇంజనీరింగ్ కాలేజీ) కార్యాలయానికి మునిసిపల్ రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి సమక్షంలో తాళాలు వేసి సీలు వేశారు. ఇన్స్టిట్యూట్ సుమారు రూ. 8,42,825లు బకాయి ఉన్నారు. షాబునగర్ లో రూ. 89,200లు బకాయి ఉన్న షాపుకు రెడ్ నోటీసు ఇచ్చారు. టీఎన్జిఒస్ దుకాణ సముదాయానికి తాళాలు వేశారు. ఇదిలా ఉండగా విశ్వనాధ లాడ్జి యాజమాన్యం రూ. 2,44,962లు, డాక్టర్ భోకరే నాగేందర్ ఆసుపత్రి బకాయి రూ. 2,53,529లు చెల్లించారు. బిసి జెఏసి నేత మారం శ్రీనివాస్ ఆస్తి పన్ను మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ కు చెల్లించారు.



అదేవిధంగా శివాని స్కూల్ రూ. 2,61,854లు చెలించారు.



అదేవిధంగా అందరు చెల్లించి పట్టణ అభివృద్ధికి తొడ్పాడాలని కోరారు.

# అర్ధాంతరంగా ఆగిన తై బజార్ టెండర్లు..

## ప్రచారం లేక టెండర్లకు రాని కాంట్రాక్టర్లు అర్ధంతరంగా ముగిసిన వేలం పాట..

## వ్యాపారాస్థులకు బదులు మున్సిపల్ సిబ్బంది బంధువులే వేలం లో పాల్గొన్న వైనం..?

మేడ్చల్, అక్షిత బ్యూరో :

దుండిగల్ పురపాలక లో వ్యాపారాస్తుల తో మమేకం అవుతు మున్సిపల్ ఆధాయానికి రాబడి చేయవలసిన అధికారుల అవగాహన లోపమా?..లేక లోలోపల మమ అనిపించి ముగించేయాలనే ఆలోచనో గాని మొత్తానికి. కథ అడ్డం జరిగిందని విమర్శలు వెల్లువ..దుండిగల్ మున్సిపల్ లో తై బజార్ వేలం పాట ఎట్టకేలకు అర్ధంతరంగా ముగిసింది,వేలం పాటలో వ్యాపారాస్థులకు బదులు కార్యాలయం లో వివిధ విభాగల్లో పని చేసే సిబ్బంది బంధువులే వేలంపాటలో పాల్గొనటం విశేషం మున్సిపల్ లో సోమవారం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో తై బజార్ వేలం పాట నిర్వహించారు.ముందస్తు గా పత్రిక



ప్రకటన,వార్డ్ ఆఫీస్ లో నోటీస్ బోర్డు ప్రదర్శన,వివిధ రకాల ప్రచారం చెప్పట్టాల్సిన మున్సిపల్ అధికారులు డిపిఐఆర్ ద్వారా కేవలం ఒక పత్రిక లో ప్రకటన ఇచ్చి నామ మాత్రంగా మమా అనిపించేలా చేపట్టారు,మున్సిపల్ పరిధిలో వ్యాపారాస్థులకు ఎటువంటి కొదవలేదు,వ్యాపారస్తులకు ఎటువంటి సమాచారం లేకపోవడం వలన 25 తై బజార్ లకు కేవలం మూడు (03)ధరకాస్తులు మాత్రమే వచ్చాయి.నిబంధనలు ప్రకారం ఒక్కొక్క వ్యాపారస్తుడు 1లక్ష డి డి చెల్లించి,100 రూపాయలు ధరఖాస్తు ఫీజ్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. దరఖాస్తులు ఎక్కువ లేకపోయినా చేసేది లేక అధికారులు సాయంత్రం కార్యాలయం లో రెవిన్యూ ఆఫీసర్ సమక్షంలో వేలం పాట నిర్వహించారు.ఈ వేలం పాట లో అధికారులు నిబంధనలు ప్రకారం స్క్రోటనీ చేపట్టాగ సరైనా పత్రాలు లేకపోవటం కారణం చేత రెండు దరఖాస్తులు రిజెక్ట్ అయ్యాయి.అందులో చివరికి ఒక్క వ్యక్తి



మాత్రమే బరిలో నిలువగా ఒక్కరికి తై బజార్ టెండర్ ఇవ్వటం కుదరదని రూల్సుఒప్పుకోవని మరో సారి వేలం పాట వేయాలని అధికారులు నిర్ణయించారు.

మున్సిపల్ లో వేలం పాట నవ్వుల పాలు అయ్యింది అని విమర్శలువిమర్శలు వెల్లువ..

వ్యాపారాస్తుల మధ్య కొలహాలంగా జరగాల్సిన తై బజార్ వేలం పాట దుండిగల్ మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వలనో లేక కింది స్థాయి సిబ్బంది అతి హుషార్ వలనో గాని వేలం పాట నవ్వుల పాలు అయ్యింది.వేలం పాట లో పాల్గొన్న ముగ్గురు దరఖాస్తు దారులు ఒకరు జవాన్ తరపు వారు అవగ,మరో వ్యక్తి చెందిన ఇద్దరు వ్యక్తులు కావడం విశేషం.మొత్తానికి తై బజార్ వేలం పాట మరో రోజుకి పెండింగ్ పడటం అధికారుల పని తీరుకు అందం పటేలా ఉందని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.మున్సిపల్ మేనేజర్ లక్ష్మయ్య,రెవెన్యూ ఆఫీసర్ పాల్గొన్నారు...

# ఆశాలను అరెస్టు చేయటం అన్యాయం.



నడిగూడెం, అక్షిత న్యూస్ :

తమ డిమాండ్ల సాధన కోసం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న ఆశా కార్యకర్తలను సోమవారం ముందస్తు అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించడం అన్యాయమని ఆశా కార్యకర్తలు సైదమ్మ, లక్ష్మి లు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఆశలతో వెట్టి చాకిరి చేపిస్తూ.. పనికి తగ్గ వేతనం చెల్లించడం లేదని, ప్రభుత్వం ఆశా లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో సునీత, శ్రీలక్ష్మి ఉన్నారు.

# సాయిప్రియ కు అండగా నిలిచిన ఉపాధ్యాయులు



రాయపర్తి అక్షిత ప్రతినిది

మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనికి చెందిన బొమ్మెర సాయిప్రియ కు పాఠశాల ఉపాధ్యాయులు అండగా నిలిచారు.10 సంవత్సరాల క్రితం తల్లి రక్షిత ఇటివల తండ్రి సతీష్ రోడ్డు ప్రమాదంలో మరణించగా చిన్నారి సాయి ప్రియ అనాధగా మిగిలింది. తమ పాఠశాలలో విద్యాబుద్దులు నేర్చుకుంటున్న చిన్నారికి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి చిన్నారి కి అండగా నిలిచారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, లక్ష్మి, సహేస్తా తఫీమ్, మురళి, వివేక్, నరేష్ , రాజేంద్రప్రసాద్, ఏవిఆర్ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

## దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

చింతపల్లి / అక్షిత ప్రతినిధి :



ప్రతి ఒక్కరు ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలని దేవరకొండ మాజీ శాసన సభ్యులు,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి బ్రహ్మోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందని ఆయన అన్నారు.సనాతన హిందూ ధర్మరక్ష పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ విశేష కృషి చేసారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం పునర్నిర్మాణం కోసం బిఆర్ఎస్ సర్కారు కృషి చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,కుర్మేడు గ్రామ మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్,కుర్మేడు పి.ఏ.సి.యస్ డైరెక్టర్ అండేకార్ అశోక్,చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిఆర్ఎస్ నాయకులు ఉజ్జిని విద్య సాగర్ రావు,దండేటికార్ ప్రసాద్,యాసాని రాజవర్ధన్ రెడ్డి,నాదిరి శ్రీశైలం,బాదేపల్లి పులిరాజు గౌడ్,ఆకుతోట నర్సింహా,సిమర్ల శ్రీను యాదవ్, ఆరెకంటి మురళి,పందుల సత్తయ్య,కుంభం రామకృష్ణ,రవి, బొడ్డు శివ,సమీర్,సందీప్, ఇంద్రకంటి మహేష్,కుర్మేటి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎంపీపీ శ్వేతా రవీందర్ రెడ్డి

నాంపల్లి, అక్షిత న్యూస్:



మండలంలోని జాన్ తండా గ్రామంలోని రామావత్ వినోద్ అనారోగ్యంతో మృతి చెందాడు ఇట్టి విషయం ఎస్ టీ సేల్ మండల్ అధ్యక్షులు సాపవట్ సర్ధార్ నాయక్ మాజీ ఎంపీపీ సభ్యులు ఏడు దొడ్ల శ్వేతారవీందర్ రెడ్డి కి సమాచారమ్ ఇవ్వగా అయన వెంటనే స్పందించి రూ.5000వేల రూపాయలు పంపించగా కార్యకర్తలతో కలిసి సర్దార్ నాయక్ చేతుల మీదుగా వాటిని మృతు నీ కుటుంబ సభ్యులకు అంద చేసారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్.బాషా. కొట్య. శ్రీను.రాజు. గణేష్. యాదగిరి. చందర్. తరుణ్. మల్లేష్.చందు తదితరులు ఉన్నారు.

# ఉమామహేశ్వర ఆంజనేయ స్వామి దేవస్థానం నందు చైర్మన్,ధర్మకర్తల ప్రమాణస్వీకారం

చింతలపాలెం అక్షిత ప్రతినిధి

సూర్యాపేట జిల్లా చింతలపాలెం గ్రామం నందు ఉమామహేశ్వర ఆంజనేయస్వామి దేవస్థానము నందు కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దల సహకారంతో నూతన చైర్మన్ గా అంబటి రామకృష్ణారెడ్డి ,ఆలయ ధర్మకర్తలుగా గూడెపు వెంకటేశ్వర్లు,ఎగుటి నాగరాజు,కారంగుల వీరస్వామి,చింత్రాల సైదమ్మ ఆలయ వీరిని ఎన్నుకోగా ,పూజారి నార్ల మహేష్ శర్మ,ఆలయ కార్య నిర్వాహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు,ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నంది రెడ్డి ఇంద్రారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోర్తాల సీతారెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దొండపాటి వెంకటరెడ్డి,శివగంగా లిఫ్ట్ చైర్మన్ గుడిసే వెంకట్ రెడ్డి,యూత్ అధ్యక్షులు గుజ్జుల నరేందర్ రెడ్డి,చింత్రాల సురేందర్ , రామచంద్రయ్య,మలావత్ సామ్య తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ సహకారంతో నూతన బస్ షెల్టర్‌కు భూమి పూజ

చేర్యాల, అక్షిత ప్రతినిధి:

చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన ఆకుల రమేష్ గౌడ్ సౌజన్యంతో, సోమవారం చేర్యాల లయన్స్ క్లబ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆకునూరు గ్రామంలో నూతన బస్ షెల్టర్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మా గ్రామానికి ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడానికి ముందుకు వచ్చిన లైన్స్ క్లబ్ ప్రతినిధులకు మరియు ఆకుల రమేష్ కుటుంబానికి గ్రామ ప్రజల తరపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్- దీపాంజలి డాక్టర్, ముత్యాల బాల నర్సయ్య, డాక్టర్ వీరబత్తిని. సత్యనారాయణ , ఆకుల రమేష్ గౌడ్, మరియు గ్రామ పెద్దలు టీవీ నారాయణ, కె మాధవరెడ్డి, వి రఘువీర్, వంగల శ్రీకాంత్ రెడ్డి, బోయిని రాజు, తాటికొండ రాములు, అందే నాని, ఆకుల రాజు, పాల బాలరాజు, అందే అశోక్, మంతపురి లక్ష్మణ్, కూస కిష్టయ్య, బోయిని బాలయ్య, ఆకుల శ్రీను గౌడ్, తోళ్ల సత్యం, కొండూరి శ్రీను మరియు తదితర గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# సుశాంత్ సింగ్‌ది ఆత్మహత్యే.. తేల్చేసిన సీబీఐ



చాలా మంచి భవిష్యత్ ఉన్న నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఊహించని విధంగా ముంబైలోని తన నివాసంలో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. 14 జూన్ 2020న బాంద్రాలోని తన ఇంట్లో చనిపోయాడు. అయితే మొదట్లో ఈ కేసు ఆత్మహత్యగా భావించిన, ఆ తరువాత వచ్చిన ఆరోపణలతో దీనిపై ప్రభుత్వం కూడా సీబీఐతో దర్యాప్తు చేయించింది. ముంబైలోని తన నివాసంలో మృతి చెందిన కేసులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కోర్టుకు క్లోజర్ నివేదిక సమర్పించడంతో వారు ఫైనల్‌గా దీనిని ఆత్మహత్య అని తేల్చారు. ఆత్మహత్యకు ప్రేరేపించడం, దొంగతనం వంటి ఆరోపణలపై ఈ కేసు దర్యాప్తు సాగించారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తుకి ఆమోదం తెలపడంతో సుప్రీంకోర్టు కూడా ఈ కేసును సిబిఐతో దర్యాప్తు చేయాలని 19 ఆగస్టు 2020న ఆదేశించింది.





# అమ్మ మాటలతోనే..

తన తల్లి హేమమాలిని ఇచ్చిన ధైర్యంతోనే.. జీవితంలో ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా, తట్టుకొని నిలబడ గలుగుతున్నానని అంటున్నది బాలీవుడ్ తార ఈశా డియోల్. బాలీవుడ్ డ్రీమ్‌గర్ల్‌గా దేశవ్యాప్తంగా సెలెబ్రిటీ అయినా.. తనను మాత్రం ఓ సాధారణ తల్లిలాగే పెంచిందనీ చెప్పుకొచ్చింది. తన కొత్తచిత్రం 'తుమ్కో మేరీ కసమ్' ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా.. ఓ జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చింది ఈశా. ఈ సందర్భంగా మహిళల జీవితానికి సంబంధించిన విషయాలను పంచుకున్నది.



# హీరో.. విలన్ రెండూ బన్నీనే?

స్టార్ హీరోలు ద్విపాత్రాభినయాలు చేయడం మామూలే. అయితే.. ఆ రెండు పాత్రల్లో ఒకటి విలన్ పాత్ర అయితే.. అది నిజంగా చెప్పుకోదగ్గ విషయమే. ఇలాంటి ప్రయోగాలు చేసిన హీరోలు దక్షిణాదిలో చాలా తక్కువమంది. పాత రోజుల్లో ఎన్టీఆర్, కృష్ణ ఈ తరహా సాహసాలు చేశారు. ప్రస్తుతం ఉన్న హీరోల్లో 'వాలి' సినిమాలో అజిత్, 'జై లవకుశ'లో తారక్ ఈ తరహా పాత్రలు చేశారు. అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఆ సాహసాన్ని అల్లు అర్జున్ కూడా చేయబోతున్నారట. తమిళ దర్శకుడు అట్లీ దర్శకత్వంలో బన్నీ ఓ సినిమాలో నటించనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో ఆయన తొలిసారి ద్విపాత్రాభినయం చేస్తున్నారనే వార్త ఇప్పటికే ఫిల్మ్ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నది. వాటిలో ఓ పాత్ర పూర్తి నెగెటివ్ షేడ్స్‌తో ఉంటుందట. కథలో విలన్ కూడా ఆ పాత్రే అని సమాచారం. అంటే హీరో బన్నీనే.. విలనూ బన్నీనే. ఆ సినిమాకు సంబంధించిన కథా చర్చలు ప్రస్తుతం దుబాయ్‌లో జరుగుతున్నాయట. త్వరలోనే బన్నీ ఇండియా తిరిగి వస్తారని తెలుస్తున్నది. ఆయన వచ్చాక ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనను విడుదల చేస్తారట.

# ఓవర్ యాక్షన్ చేసేది వాళ్లే..

'వివక్ష అనేది అన్ని రంగాల్లోనూ ఉంది. అయితే.. అది ఒక్కో రంగంలో ఒక్కో విధంగా ఉంటుంది. పరిస్థితుల్ని బట్టి వాటి స్థాయి ఉంటుంది.' అంటున్నారు టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే. సినీ పరిశ్రమలో స్త్రీలపై వివక్ష గురించి ఓ విలేకరి అడిగి ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ పై విధంగా స్పందించారు. ఇంకా ఆమె మాట్లాడుతూ 'హీరోల వ్యానిటీ వ్యాన్‌ని సెట్‌కు పక్కనే ఉంచుతారు. మిగతా అందరివీ దూరంగా ఉంటాయి. మేం ఏ విధమైన కాస్ట్యూమ్స్ ధరించినా.. మా వ్యానిటీ వ్యాన్ నుంచి సెట్ వరకూ, మళ్లీ సెట్ నుంచి మా వ్యాన్ వరకూ నడుచుకుంటూ తిరగాల్సిందే. ఒక్కోసారి బరువైన లెహంగాలు ధరించినప్పుడైతే వాటిని ఈడ్చుకుంటూ వెళ్లాలి.. షాట్ ఆయ్యాక మళ్లీ అలాగే వ్యాన్ దగ్గరకు రావాలి. అవి చూడ్డానికి బాగానే ఉన్నా.. వాటిని మోసే మాకు తెలుస్తుంది బాధ.' అంటూ చెప్పుకొచ్చింది పూజా.





# ఇక్కడి ప్రేమ మరెక్కడా దొరకదు!

'47 ఏళ్ల సినీ ప్రయాణంలో తెలుగు చిత్రసీమతో ఎంతో అనుబంధం ఏర్పడింది. అక్కినేని నాగేశ్వరరావు వంటి లెజెండ్‌తో నటించే అవకాశం దక్కింది. తెలుగు ప్రేక్షకులు చూపించే ప్రేమ మరెక్కడా దొరకదు. దేశంలోనే అత్యుత్తమ ఇండస్ట్రీగా టాలీవుడ్ అలరారుతున్నది' అన్నారు మలయాళ అగ్ర నటుడు మోహన్‌లాల్. ఆయన కథానాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఎల్2: ఎంపురాన్'. సూపర్‌హిట్ మూవీ 'లూసిఫర్'కు సీక్వెల్ ఇది.

# లారీ ఢీ కొని గాయపడిన ఇద్దరిలో ఒకరి మృతి

**మిర్యాలగూడ, మార్చి 24 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణ శివారులో ఆదివారం రాత్రి చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన ఇరువురి లో ఒకరు మృతి చెందగా, మరొకరు చికిత్స పొందుతున్న సంఘటన చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై లక్ష్మయ్య కథనం మేరకు మిర్యాలగూడ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన దాసరి జానకిరాములు (50), బచ్చు శ్రీను లు ధాన్యం అమ్మేందుకు ట్రాక్టర్లో కీర్తి రైస్ మిల్లు వద్దకు చేరుకున్నారు. సీరియల్ లో బండి నిలిపి సమీపం లోని హొటల్ లో భోజనం ముగించుకుని రాత్రి సమయంలో తిరిగి బండి వద్దకు వెళ్లే క్రమంలో నార్కెట్ పల్లి - అద్దంకి హైవే దాటుతుండగా హైదరాబాద్ నుండి గుంటూరు వైపు వెళ్తున్న లారీ బలంగా వెనుక నుండి వారిని ఢీకొట్టడంతో ఇరువురు తీవ్ర గాయాల పాలయ్యారు. సమీపంలోని రైతులు చికిత్స కోసం 108లో ఏరియా ఆసుపత్రికి తరలించగా జానకిరాములు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. మృతిని కుమారుడు దాసరి నాగ సైదులు ఇచ్చిన ఫిర్యాదు పై లారీని అతివేగంగా, అజాగ్రత్తగా నడిపిన డ్రైవర్ విజయవాడ మొగులూరు కు చెందిన రవి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బిసి ఈబిసి ఈడబ్ల్యూఎస్ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

**-జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బిసి ఈబిసి ఈడబ్ల్యూఎస్ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బిసి ఈబిసి ఈ.డబ్ల్యూఎస్ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల సంబంధిత నిరుద్యోగ యువత వెబ్సైట్ నందు ఏప్రిల్ 5 లోగా దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ/ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం రెండవ అంతస్తు రూమ్ నెంబర్ ఎస్-30, ఐడిఓసి కాంప్లెక్స్ వి వెంకటాయపాలెం కార్యాలయం నందు సంప్రదించాలని జి. జ్యోతి పేర్కొన్నారు.

# బిఎచ్ఈఎల్ కంపెనీ సౌజన్యతో.. పాఠశాలలో పిల్లలకు క్యాంటీన్ ప్రారంభం..

**పాఠశాలకు ఎల్లప్పుడూ మౌలిక వసతుల పై తనవంతు కృషి చేస్తాను బీమ్ సింగ్ నాయక్..**

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



దుండిగల్ పురపాలక పరిధి 27వ వార్డ్ దుండిగల్ తాండ - 2 లో ఎంపీపీస్ పాఠశాలలో భవనాన్ని భోజనశలాగా మర్చి పాఠశాల పిల్లలకు ప్రశాంతంగా కూర్చొని తినడానికి వీలుగా భోజశాలను బిఎచ్ఈఎల్ కంపెనీ సౌజన్యతో సహకారంతో ఏర్పాటు చేసారు. ప్రభుత్వ పాఠశాల పై మక్కువ,పేద పిల్లల అభ్యున్నతిని ఆకాంక్షించే వ్యక్తి విద్యాభిమాని మాలోత్ భీమ్ సింగ్ నాయక్ చొరవతో నిర్మించగా.సోమవారం భోజనశాల భవనాన్ని సిఎస్ఆర్ ఫండ్ ప్రొఫెషనల్ సహకారం తో భీమ్ సింగ్ నాయక్, మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఏదైనా సమస్య వస్తే తన దగ్గర తీసుకొస్తే సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా పరిష్కరిస్తానని తెలిపారు. తాండ లో భోజనశాల పిల్లలకు ఏర్పాటు చెయడం చాలా సంతోషంగా ఉంది ముందు మరిన్ని కార్యక్రమాలకు పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన వంతు కృషి చేసి ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ అడ్వాసిర్ ప్రవీణ్ గాడిలా, రవీందర్, అమర్ సింగ్, రాజు, ప్రవీణ్, లాల్ సింగ్, ప్రేమ్ సింగ్, వెంకటేష్ నాయక్, వెంకటేష్,కుమార్,హనుమంత్, శివ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిన్నింటి నారాయణరావు మరియు ఉపాధ్యాయులు ముకుంద రెడ్డి, గోపాల్, రవి,యువకులు, మహిళా మండలి సభ్యులు విద్యావేత్తలు, విద్యార్థులు పాలుకొన్నారు..

# పోలీస్ అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్ బి అనురాధ

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పది ఆదివారాలపాటు బందోబస్తు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మేడం పోలీస్ కమిషనర్ మేడమ్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో జరిగే అతి పెద్ద జాతర అయినా శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గత మూడు నెలల నుండి 10 ఆదివారాలపాటు మరియు అందులో ముఖ్య ఘట్టాలైన చిన్న పట్నం, పెద్దపట్నం, లస్కర్ బోనాలు, చివరి ఆదివారం అగ్నిగుండాలు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని పోలీస్ కమిషనర్ మేడమ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసిపి సతీష్, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, సిద్దిపేట ఏసీపి మధు, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, చేర్యాల ఎస్ఐ నిరేష్, మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ మరియు పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మార్చి 26న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

**నడిగూడెం, అక్షిత న్యూస్ :**



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ ఇచ్చిన హామీలు వెంటనే అమలు జరపాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మార్చి 26న చల్లో కలెక్టరేట్ జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. సోమవారం నడిగూడెం అమరవీరుల భవనంలో జరిగిన మండల కమిటీ సమావేశం రేఖ తిరుపతి అధ్యక్షతన జరిగింది ఈ యొక్క సమావేశాన్ని ముఖ్య అతిథిగా రాములు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కొచ్చి 15 మాసాలు పూర్తవుతున్న నేటికీ ఏ ఒక్క హామీ అమలు జరగలేదని ఆయన విమర్శించారు జిల్లా వ్యాప్తంగా గత 20 రోజులుగా సర్వే చేసి సమస్యల పైన స్థానిక తహసిల్దార్ గారికి సమస్యలు విన్నవించిన కనీసం పరిష్కరాలు చెప్పలేదని వారన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం వచ్చిన హామీలు అమలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు గ్రామాల్లో అనేక సమస్యలు ఆపస్కృతం ఉన్నాయని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సమస్యల సాధన కోసం మార్చి 26న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వేలాదిగా ప్రజలు దరఖాస్తులతో రావాలని ఆయన పిలుపునిచ్చారు జిల్లా వ్యాప్తంగా కరువు సమస్యలు ఏర్పడ్డాయని మంచినీరు త్రాగునీరు సమస్య తీవ్రమవుతుందని ప్రభుత్వం వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం జరిగే కలెక్టరేట్ ముట్టడి లో వేలాదిగా ప్రజలు పాల్గొనాలని ఆయన అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యులకు కోరుట్ల శీను. వీరాంజనేయులు సంపత్ పిచ్చయ్య,కేశ గాని భద్రయ్య,వీరబోయిన సైదులు, ఎస్ కె లతీఫ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నేనావత్ పాండు నాయక్ మృతి బాధాకరం

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్**

**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**





దేవరకొండ మండలం గన్యానాయక్ తండా గ్రామంలోని సీతారాం తండా కు చెందిన నేనావత్ పాండు నాయక్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ అన్నారు అనంతరం నేనావత్ పాండు నాయక్ మృత దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించి వారి కుటుంబ సభ్యులకు 20,000 వేల రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాండు నాయక్ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు పాండు నాయక్ అంతిమ యాత్ర లో పాల్గొని ఆయన పాడె మోశారు.ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పరీక్షకి అనుమతించకుంటే చావే శరణ్యం

**ఎవరో చేసిన తప్పుకు నన్ను బలిచేసుడు ఎందుకు...?**

**బెదిరించి క్వశ్చన్ పేపర్ ఫొటో తీసుకున్నారు**

**నా ప్రమేయం లేదు...విద్యార్థిని బల్లెం ఝాన్సీ లక్ష్మి**

**ఉమ్మడి నల్గొండ అక్షిత బ్యూరో**









నకిరేకల్ మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష ప్రశ్న పత్రం లీకేజీ అయిన వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారింది. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రంలో ప్రశ్నాపత్రం లీక్ అయ్యింది. గోడ దూకి పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించిన కొంతమంది వ్యక్తులు ప్రశ్నాపత్రాన్ని ఫొటో తీసుకుని వెళ్లారు. ఆపై జవాబులను జిరాక్స్ తీయించి పరీక్ష రాస్తున్న కొందరు విద్యార్థులకు అందించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే పోలీసులు వారిని పట్టుకున్నారు. ఈ వ్యవహారంలో విద్యార్థినిని డిబార్ చేయగా పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసరును విధుల నుంచి తప్పించారు. అయితే పేపర్ లీక్ ఘటనలో తనకు ఏ పాపం తెలియదని విద్యార్థిని బల్లెం ఝాన్సీలక్ష్మీ వాపోతుంది. ఎగ్జామ్ సెంటర్ లో కిటికీ పక్కన కూర్చుని పరీక్ష రాస్తుండగా ఇద్దరు యువకులు తనను బెదిరించి ఫొటో తీసుకున్నారని చెబుతోంది. ప్రశ్నాపత్రం చూపించకపోతే రాయితో కొడతామని బెదిరించారని వెల్లడించింది. అందుకే ఆ సమయంలో భయం వేసి, ఏం చేయాలో అర్థం కాక క్వశ్చన్ పేపర్ చూపించానని చెప్పింది. పేపర్ ను ఫొటో తీసుకుని యువకులు అక్కడి నుంచి వెళ్లిపోయారని వివరించింది. ఇందులో తన ప్రమేయం ఏమిలేదని కన్నీటి పర్యంతం అవుతోంది. దయచేసి తనను పరీక్ష రాసేందుకు అనుమతించాలని, ఎవరో చేసిన దానికి తనను బలి చేయొద్దంటూ వేడుకుంటుంది. దయచేసి మళ్లీ పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని కోరుతుంది. పరీక్షల్లో చూసి రాయాల్సిన అవసరం తనకు లేదని విద్యార్థిని ఝాన్సీలక్ష్మి స్పష్టం చేసింది. ఎగ్జామ్ రాయనియ్యకపోతే తనకు చావే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తోంది. తమ కూతురుని పరీక్ష రాయనివ్వాలని విద్యార్థిని తల్లిదండ్రులు సైతం కోరుతున్నారు. కూలీ పనులు చేసుకుంటూ బిడ్డను చదివిస్తున్నామని తన భవిష్యత్తును అంధకారం చేయొద్దని వేడుకుంటున్నారు. ఇక ఈ ఘటనలో పోలీసులు 11 మందిపై కేసు నమోదు చేయగా ఇప్పటికే ఆరుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు సమాచారం. ప్రశ్న పత్రం లీకేజీ వ్యవహారంలో ఎంత మంది బాధ్యులు ఉన్నారో వారందరినీ విచారణ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆస్తి పన్ను వసూలులో 4 వ స్థానం

**మిర్యాలగూడ మార్చి 25 అక్షిత ప్రతినిధి :**




ఆస్తిపన్ను వసూలులో మిర్యాలగూడ మునిసిపాలిటీ నాలుగో స్థానంలో ఉందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, కమీషనర్ ఏండి.యూసఫ్ లు తెలిపారు. పది మున్సిపాలిటీలలో మిర్యాలగూడ ఒక్క రోజు యాభై లక్షలు లక్ష్యం కాగా సుమారు రూ.4479,858లు వసూలు చేసినట్టు తెలిపారు. నిన్నటి వరకు సుమారు రూ. 33 లక్షలు వసూలు చేసినట్టు తెలిపారు. రేపటినుండి మరింత ఉధృతంగా వసూలు చెపడతామని వారు తెలిపారు.

# అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

**సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం**

**న్యూఢిల్లీ అక్షిత ప్రతినిధి :**

అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ..సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. దీనికి మందు, జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. ఈనెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలన మైంది. అగ్నిప్రమాదం జరిగి సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్భంగా స్టోర్రూమ్లో కాలిన నోట్ల కట్టలు కనిపించిన వీడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## తిరుమలగిరిలో మరో మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం, 25 మార్చి 2025
పేజీలు : 8

# ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రైతులు ఎల్లప్పుడూ వరినే కాకుండా ప్రత్యామ్నాయ పంటలు కూడా వేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. వరిలో సన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలని చెప్పారు. ఈ ఉగాది నుండి రాష్ట్ర ప్రభుత్వం చౌకధర దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నదని, హుజూర్నగర్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని వెల్లడించారు. వచ్చే సంవత్సరం సన్నధాన్యాన్ని అధిక మొత్తంలో పండించాలని ఆయన రైతులకు సూచించారు. సోమవారం నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబీ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ...మిగతా 2లో







## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

వార్త 8లో



## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో సంపూర్ణ మద్దతు తెలిపిన తుమ్మల కు కృతజ్ఞతలు

వార్త 8లో



## టీబీ రహిత సమాజం కోసం కృషి చేయాలి

శాలిగౌరారం మార్చి 24 అక్షిత న్యూస్ : టిబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల వైద్యాధికారి శ్వేత అన్నారు. ప్రపంచ టిబీ దినోత్సవం సంధర్భంగా శాలిగౌరారం లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్వేత మాట్లాడుతూ టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ పాల్వాయి వెంకటేశ్ , డాక్టర్ వాసవి, పిహెచ్ ఎన్ రాములమ్మ , సూపర్ వైజర్ దయామణి , నోడల్ పర్సన్ మొలుగూరి భాస్కర్ , హెల్త్ అసిస్టెంట్ వెంకట నారాయణ, సిబ్బంది సుమతి ,సువర్ణ , జయమ్మ , ఉపేంద్ర , సునిత ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో నల్గొండను ప్రథమంగా నిలుపుతా

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



వార్త 2లో



## జమిలి ఎన్నికల లక్ష్యం శ్రేష్ఠ భారత్ నిర్మాణం

వార్త 8లో

# ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

(మొదటి పేజీ తరువాయి)



గత సంవత్సరం తిప్పర్తి పిఏసిఎస్ ద్వారా సుమారు 75000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రప్రభుత్వం సన్న ధాన్యం పండించిన రైతులకు 2320 రూపాయల మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని చెప్పారు . కాలువలు మరమ్మతు చేయించడం, నాగార్జునసాగర్ తో పాటు, ఉదయ సముద్రం ద్వారా 2 పంటలకు నీరు విడుదల చేయడం వల్ల సాగునీటి విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల లోపు రుణమాఫీ చేసిందని, ప్రత్యేకించి తిప్పర్తి జంక్షన్ ను అభివృద్ధి చేయడంతో పాటు, రోడ్లు చేపట్టడం జరిగిందన్నారు.జిల్లాలోని ప్రజల సమస్యలను తీర్చేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా, జిల్లా కలెక్టర్ ప్రత్యేకించి వయో వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక ప్రజావాణి నిర్వహిస్తున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని తూర్పారబట్టే యంత్రాలు,తేమ కొలిచే యంత్రాలు,అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, రైతులు నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనులను ప్రారంభించి పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధాన్యాన్ని ఆరబెట్టి, శుభ్రం చేసుకుని కొనుగోలు కేంద్రాలకు తేవాలని రైతులకు సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల విభాగానికి తెలియజేయాలన్నారు. ధాన్యం కొనుగోలులో అక్రమాలను అరికట్టేందుకు ఇంటిగ్రేటెడ్ ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు సన్నధాన్యం పండించడంపై దృష్టి పెట్టాలని కోరారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, తదితరులు మాట్లాడారు. డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముంద్ర వెంకటేశ్వరరావు మృతి బాధాకరం

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యుడు ముంద్రా వెంకటేశ్వరరావు మృతి చాలా బాధాకరమని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణం నయా నగర్ లో అనారోగ్యంతో మృతి చెందిన ముంద్ర వెంకటేశ్వరరావు మృతదేహానికి పబ్లిక్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబు లతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెంకటేశ్వరరావు మృతి సమాజానికి తీరని లోటు అని కోదాడ పబ్లిక్ క్లబ్ అభివృద్ధికి ఆయన శక్తి వంచనా లేకుండా కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎలగందుల నరసయ్య, ఉపాధ్యక్షులు వేనేపల్లి సత్యనారాయణ, మేకల వెంకట్రావు, చింతలపాటి చంద్రశేఖర్, ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, సుంకరి సత్యనారాయణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.........



# ధాన్యం కొనుగోలులో నల్గొండను ప్రథమంగా నిలుపుతా

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి**

ధాన్యం కొనుగోలులో నల్గొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాలభావి వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ రైతులు రబీ ధాన్యాన్ని శుభ్రం చేసి, ఆరబెట్టి తేమను పరీక్షించుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసిందని, అంతేకాక సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధాన్యం సేకరణ, కొనుగోలులో రైతులు, పిఏసిఎస్ లు, ఐకెపి కేంద్రాలు ప్రభుత్వానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రబిలో జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని అవసరమైతే ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాలను పెంచుతామన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీరు ,ఓఆర్ఎస్ పాకెట్లు ఏర్పాటు చేయాలని, తాటి మట్టలతో నీడను ఏర్పాటు చేయాలన్నారు. మిల్లర్లు న్యాయంగా వ్యాపారం చేయాలని, తప్పులు చేయవద్దని, తేమ పేరుతో అనవసరంగా రైతులను ఇబ్బందులు చేయవద్దని,లేదంటే తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యానికి ప్రోత్సాహం ఇవ్వడంలో భాగంగా 500 రూపాయలు బోనస్ ఇస్తున్నదని, ఉగాది నుండి ఉమ్మడి నల్గొండ జిల్లా హుజూర్నగర్ నుండి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని, గతంలో ధాన్యం రీసైకిలింగ్ అయ్యే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏ ఎం ఆర్ పి ఉదయ సముద్రం ద్వారా సాగు నీరు అందించామని, దీనివల్ల ఈ సంవత్సరం లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, ఎల్లారెడ్డిగూడెం వరకు సాగునీరు అందిస్తున్నామని, శ్రీశైలం హైడెల్ ప్రాజెక్టు ద్వారా ఏఎమ్ఆర్పి నుండి నీరు తీసుకురానున్నామని ఆయన తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల పూర్తి చేయడం ద్వారా మర్రిగూడెం చెరువుకు నీళ్లు ఇస్తామని, కాలువల ద్వారా నీరు అందించేందుకు భూసేకరణ పూర్తి చేయడం జరిగిందని, బ్రాహ్మణ వెల్లేముల ద్వారా కట్టంగూరు, నార్కెట్ పల్లి, మునుగోడులో రానున్న మూడు, నాలుగు నెలల్లో కాలువలు పూర్తయితే లక్ష ఎకరాలకు నీరు రానుందని తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనులను పూర్తి చేస్తామని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ధాన్యాన్ని ధృవీకరించాలని ,దొడ్డు,సన్న ధాన్యాన్ని వేరువేరుగా నింపాలని, ధాన్యం కొనుగోలుకు ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ,ఈ స్క్వాడ్స్ ఎప్పుడు అందుబాటులో ఉండాలని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి రెండు సీజన్లకు సాగునీరు అందించడం వలన లక్ష ఎకరాలయకట్టు పెరిగిందని, ధాన్యం రాకను బట్టి అవసరమైతే కోనుగోలు కేంద్రాలు పెంచుతామన్నారు. గత సంవత్సరం సన్న బియ్యం 45 వేల మెట్రిక్ టన్నుల దాన్యం పండించిన రైతులకు 22 కోట్ల రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందని, వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువమంది సన్న ధాన్యం పండించడంపై దృష్టి సారించాలన్నారు.డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస రెడ్డి,పి ఏ సి ఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్,అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి హరీష్, తదితరులు మాట్లాడారు.కాగా ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,డిసిఓ. పత్యా నాయక్, మార్కెటింగ్ ఏ డి ఛాయాదేవి ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



# భూగర్భ జలాలను పెంచాలి...!

## ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలి...!!

## ఘనంగా వాటర్ షెడ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమం...!!!

## తాటికొండ పాత బస్టాండ్ నుంచి రైతు వేదిక వరకు వాటర్ షెడ్ ర్యాలీ నిర్వహణ...!!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

వాన నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని తాటికొండ గ్రామ పంచాయతీ పరిధిలో గల రైతు వేదికలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన 2.0 (%ఔణజ -ౣవీఖ్% 2.0) పథకం అమల్లో భాగంగా వాటర్ షెడ్ యాత్ర (నీటి పరీవాహక ప్రాంతం/యాత్ర) ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణలోని (21) జిల్లాల వారీగా (35) ప్రాజెక్టుల ద్వారా మొత్తం (248) గ్రామాల్లో భాగంగా జనగామ జిల్లాలో మొదటిగా తాటికొండ గ్రామం ఎంపికైందన్నారు. నీటిని వృథా కానివ్వకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. భూమిలోకి ఇంకగా మిగిలిన వర్షపు నీటిని నిల్వ చేసేందుకు గాను చెక్ డ్యామ్స్, రాతి డ్యామ్స్, ఊట కుంటల ద్వారా భూగర్భ జల మట్టాన్ని పెంచడంతో సాగుకు నీరు అందుతుందని పేర్కొన్నారు. పచ్చదనాన్ని, నీటిని రక్షించే సామర్థ్యాన్ని పెంచటం కోసం భూసార, నీటి సంరక్షణ పనులకు ఈ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం, అడవి మొక్కల పెంపకం వంటి వాటిని ఉపాధి హామీ పథకం కింద పనులను అదనంగా ఈ గ్రామానికి మంజూరు చేస్తామన్నారు. ఈ కరువు పనికి రోజుకు రూ. 300 ప్రభుత్వం చెల్లిస్తుందని, ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే వాటర్ షెడ్ పథకంలో భాగంగా రూ. 50 వేల రుణ సదుపాయాన్ని స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందిస్తోందని, ఈ రుణ సౌకర్యాన్ని ఉపాధి కల్పన పనులకు చేపట్టాలని సూచించారు. వేసవి దృష్ట్యా ఈ మూడు నెలలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎండ దెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్త చర్యలు పాటించాలన్నారు. తదనంతరం పలువురు వాటర్ షెడ్ మార్గదర్శకులను శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రాలతో పాటు మొమెంటో లను అందజేశారు. అంతకుముందు తాటికొండ పాత బస్టాండ్ నుంచి రైతు వేదిక వరకు వాటర్ షెడ్ ర్యాలీని పచ్చజెండా ఊపి కలెక్టర్ ప్రారంభించి, సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ ప్రజలు, విద్యార్థులతో కలిసి యాత్ర చేపట్టారు. అనంతరం రైతు వేదిక వద్ద శ్రమదానం లో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ వసంత, డీఏఓ రామారావు నాయక్, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, ఎంపిడిఓ విజయ శ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ సుధీర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.









## డాక్టరేట్ పొందిన చోట బాబాకు పలువురు అభినందనలు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

డాక్టరేట్ పొందిన ఖమ్మం జిల్లా మైనార్టీ నాయకులు చోటా బాబాకు పలువురు కాంగ్రెస్ నాయకులు పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జావీద్ యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై సంతోష్ కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య తదితరులు చోట బాబాకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

## తప్పిపోయిన అబ్బాయిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు




**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి బ్రహ్మోత్సవాలు చివరి ఆదివారం సందర్భంగా గోవిందారం గ్రామం జగిత్యాల జిల్లా తల్లిదండ్రులతో దేవుని దర్శనానికి వచ్చిన కాంజర్ల ప్రణవ్ తండ్రి సాయి చరణ్, వయస్సు 10 సంవత్సరాల అబ్బాయి కొమురవెల్లి జాతరలో తప్పిపోయి తిరుగుచుండగా కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్ కొమరవెల్లి ఎస్ఐ రాజు అబ్బాయిని పోలీస్ కంట్రోల్ రూమ్ కి తీసుకొని వచ్చి పబ్లిక్ అడ్రస్ ఇన్ సిస్టం ద్వారా అనౌన్స్ చేసి అబ్బాయి తల్లిదండ్రులు రాగానే విచారణ చేసి అబ్బాయిని అప్పగించడం జరిగింది.

## రాయపర్తి మసీదులో ఇఫ్తార్ విందు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రంలోని మసీదులో రంజాన్ సందర్భంగా సోమవారం ముస్లింలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ అధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, ఎస్ ఆర్ ఆర్ ప్రతినిధి లేతా కుల రంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, గజవెల్లి ప్రసాద్, యూసుఫ్, సంధి దేవేందర్ రెడ్డి, ఎల్ల స్వామి, బిఆర్ఎస్ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవి రచయిత సామాజిక సేవకులు బుక్కా సత్యనారాయణకు నంది పురస్కారం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రముఖ సాహితీవేత్త వికాస వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బుక్కా సత్యనారాయణకు సాహిత్యంలో నంది పురస్కారం లభించింది. వీరు రచించిన మట్టి మనుషుల మౌనం నివురు గప్పిన నిజం 60 ఏళ్ల సామాజిక సాహితీ ప్రస్థానం తదితర పుస్తకాలను రచించి పలు సామాజిక అంశాలపై తన కలం ద్వారా ప్రజలలో చైతన్యం రగిలించిన బుక్కా సత్యనారాయణకు ఈ నెల 23 న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సర్వేజనా సుఖినోభవంతు సామాజిక సేవా సంస్థ నంది పురస్కారం ప్రధానం చేశారు. 2009 నుంచి ప్రారంభమైన బుక్కా సాహితీ ప్రస్థానంలో 2017 లో హైదరాబాదులో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల్లో కవిత గానం చేసి అప్పటి ముఖ్యమంత్రి చేతుల మీదుగా సాహితీ పురస్కారాన్ని నగదు పురస్కారాన్ని అందుకున్నారు. విజయవాడలో నిర్వహించిన ఒకటి నుండి ఆరు ప్రపంచ తెలుగు రచయితల మహాసభల అన్నింటిలో తన సాహితీ ప్రతిభతో పురస్కారాలను సొంతం చేసుకున్నారు. ప్రముఖ తెలంగాణ మహాకవి సాహితీ దిగ్గజం డాక్టర్ సి.నారాయణరెడ్డి గజల్ మాస్టారు ముమ్మారు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత గజల్ శ్రీనివాస్ మండలి బుద్ధ ప్రసాద్ గుత్తికొండ సుబ్బారావు జి వి పూర్ణచంద్రరావు చేతుల మీదుగా పలుమార్లు సాహితీ పురస్కారాలను అందుకుని జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశారు.

హైదరాబాద్ విజయవాడ ఒంగోలు భీమవరం రాజమండ్రి వరంగల్ విశాఖపట్నం ఖమ్మం కరీంనగర్ నిజామాబాద్ తదితర ప్రాంతాలలో జరిగిన సాహితీ సభలలో తన కవితలతో అందరిని చైతన్యపరిచారు. కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు. ఆరవ ప్రపంచ మహాసభలో సమన్వయకర్తగా బాధ్యతలు అప్పగించారు. ఆ సభలో హైకోర్టు న్యాయవాది మరియు సుప్రీంకోర్టు మాజీ న్యాయవాది అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కొలకనూరు ఇనాక్ లక్ష్మీప్రసాద్ వారి చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు.

వికాస వేదిక సాహితీ సంస్థ అధ్యక్షులుగా మునిసిపల్ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులుగా పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా తెలంగాణ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా సీనియర్ సిటిజన్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా వివిధ సామాజిక అంశాలపై సేవలు చేయుట కరోనా సమయంలో వైద్య సేవలు మృతి చెందిన



వారిని ఖననం చేయుట ఆపదలో ఉన్న వారిని రక్షించుట ఇలాంటి సామాజిక అంశాలపై సేవ చేస్తున్నారు. ప్రభుత్వం సాంస్కృతిక శాఖ వారు ఆధ్వర్యంలో చేపట్టిన సాహిత్య అంశాలపై కవిత శీర్షికలు చదివినందుకు ఖమ్మం జిల్లా కలెక్టర్లచే సన్మానాలు రసం ప్రశంసా పత్రాలు పొందారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో సూపర్డెంట్ గా పదవీ విరమణ చేసిన బుగ్గ సత్యనారాయణ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర వహించారు. టీఎన్జీవోస్ నాయకుడిగా ఉద్యోగులకు తమ సంపూర్ణ సహకారాన్ని అందించి అందరికీ అందరి చేత ప్రశంసలు పొందారు. ఈ పురస్కారము అందుకోవటం పట్ల తోటి కవులు సాహితీ దిగ్గజాలు అయినా గౌరవనీయులు సాధనాల వెంకటస్వామి నాయుడు లెనిన్ శ్రీనివాస్ ఆంగోతు జయవాసు కొంపెల్లి రామయ్య ఆవుల వీరభద్రం ప్రకృతి ప్రేమికుడు సినీ గాయకుడు కవి రచయిత జయరాజు ప్రపంచ తెలుగు రచయితల మహాసభల కార్యదర్శి జివి పూర్ణచంద్ర గుత్తికొండ సుబ్బారావు, అవినిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ గాయకులు పాగి వెంకన్న గోవిందు పమ్మి రవి రెంటాల చిన్న హుస్సేన్ గాజుల భారతి గుర్రపు సత్యనారాయణ మందుల వీరభద్రం వేల శ్రీనివాస్ గరిడేపల్లి శోభనాద్రి ఎడవెల్లి శైలజ శ్రీనివాస్ తిరుమలగిరి సంధ్య యువ కవులు గుడిసే రాజశేఖర్ గుడిసె వంశీకృష్ణ భార్గవ్, జాషువా సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ బువ్వా శ్రీనివాసరావు కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు పెద్దగంటి వెంకటయ్య రౌతు రవి మేడ శేషగిరి అక్షరాల తోవ నిర్వాహకులు విద్యావంతులు మేధావి వర్గం ఇతర సాహితీ సంస్థల వారు అభినందించారు.

# బస్సు సర్వీసును ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి అక్షిత ప్రతినిది**

మండలంలోని కొలన్ పల్లి గ్రామస్తులు గత కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా, ఈరోజు కోలన్ పల్లి గ్రామ చిరకాల కోరికను నెరవేరుస్తూ కొల్లన్ పల్లి గ్రామం నుండి హన్మకొండ వరకు ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని టెంకాయ కొట్టి బస్ సర్వీస్ ను ప్రారంభించారు. తమ గ్రామాల నుండి బస్సు సౌకర్యం అందించినందున పాణ్య నాయక్ తండా,కృష్ణపురం,వాంగ్డోత్ తండా, కాట్రపల్లి, బురహాన్ పల్లి, జయరామ్ తండా, కులాన్పల్లి ఆరెగూడెం కేశవపురం గ్రామస్తులందరూ స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డికి మరియు తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జటోత్ హామ్య నాయక్ పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టిఎం కృష్ణమాచార్యులు,మరియు మండల నాయకులు రాజేశ్వర్, గిరిగాని రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు గుజే సుధాకర్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు చిలుముల్ల రాజు , గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు చిలుముల్ల రాజా శేఖర్ గ్రామ ముఖ్య నాయకులు ముక్కెర సంతోష్ , గర్వందుల భాస్కర్, గౌని యాకయ్య, గాజుల నరేందర్, పొగాకు యాకన్న, కోసన సోమిరెడ్డి, గోలి వెంకట్ రెడ్డి, పోస్ట్ సోమిరెడ్డి, కాసు కుమారు, మద్దెల కొమురయ్య, చేదలు బిక్షపతి , తూల యాదగిరి, తూల బిక్షపతి, తుళ్ళ రాజు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**సూర్యాపేట,అక్షితప్రతినిధి:**

సిపిఐ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని జాతీయ కౌన్సిల్ సభ్యులుమాజీశాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జెకె ఫంక్షన్ హాల్ లో పట్టణ, మండల కౌన్సిల్ సమావేశం సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా మునుగోడు ప్రాంతానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు నెల్లికంటి సత్యం ను ఎంపిక చేయడం హర్షణీయమని తెలిపారు. ఎమ్మెల్సీ ఉండడం వలన ఉమ్మడి జిల్లాకు న్యాయం జరుగుతుందని, ఈ పదవి ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందని అన్నారు. ఏప్రిల్ లో శాఖ మహాసభలు, మేనెలలోమండలమహాసభలు, జూన్ లో జిల్లా మహాసభలు ఆగస్టులో రాష్ట్ర మహా సభలు,సెప్టెంబర్ లో సిపిఐ పార్టీ జాతీయ మహాసభలు,నిర్వహించనున్నట్లు తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీనీ గెలిపించుకోల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉస్నేల సృజన, సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డా నారాయణరావు , రాష్ట్ర నాయకులు కెవిఎల్ , అనంతుల మల్లేశ్వరి, యల్లవుల రాములు, ధూళిపాల ధనంజయ నాయుడు, ఉస్తెల నారాయణరెడ్డి, ఎల్లంల యాదగిరి, మండవ వెంకటేశ్వర్లు, కంబాల శీను, పోకల వెంకటేశ్వర్లు, బద్దం కృష్ణారెడ్డి, దేవరము మల్లేశ్వరి, బత్తిని హనుమంతరావు, గుండు వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు ,బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్ , నిమ్మల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి గౌడ సంఘం ఘన సన్మానం

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఖమ్మంలోని ముస్తఫానగర్లో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమర గాని వెంకన్న గౌడ్ (పోలీస్) చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు. డా.దివ్యమూర్తి ఎంతోమందికి ఆదర్శవంతమైన వ్యక్తి అని వెంకన్న గౌడ్ తెలియజేశారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని డా.దివ్యమూర్తి తెలిపారు. ఇప్పటివరకు తనకు 94 తోట సన్మానం జరిగిందని డా. దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త బూర సైదారావు గౌడ్ కుక్కల నాగయ్య గౌడ్ శరత్ గౌడ్ గౌడ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ చైర్మన్ చామంతి నరేష్ కు ఘన సన్మానం

## బి సి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కోశాధికారి పసుపులేటి కరుణాకర్, ఎల్సోజు నవీన్ కుమార్



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నికైన బీసీ ఫెడరేషన్ కులాల సమితి ముద్దుబిడ్డ ఎల్సోజు చామంతి నరేష్ ను తెలంగాణ రాష్ట్ర బిసి ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కోశాధికారి పసుపులేటి కరుణాకర్, బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి ఎల్సోజు నవీన్ కుమార్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ కులాలలో అత్యంత వెనుకబడిన కులాలను ప్రత్యేకంగా గుర్తించి పదవులను ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని వారు అన్నారు. కష్టపడి పని చేసే వారికి పదవులు వస్తాయాయి అనడానికి నిదర్శనం ఈఎన్నికని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా బీసీలను గుర్తించి 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ప్రభుత్వం వెంటనే బీసీలకు రాజకీయలలో కూడా ఏబిసిడి వర్గీకరణను వర్తింపజేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా నూతనగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్, డైరెక్టర్లు రాపాక సోమేష్, ఖాదరబోయిన ఉప్పలయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, బీసీ సంఘం నాయకులు ఎల్సోజు ఉప్పలయ్య, ఆనంతుల శ్రీనివాసు, దొంతరబోయిన యాదగిరి, కటకం ఉపేందర్, కంబాల రాములు, కొత్తగట్టు యాకయ్య,కాలిరామ్,తదితరులు పాల్గొన్నారు.

# చివరి వ్యక్తి వరకు సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, అక్షిత ప్రతిని :**



ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వ్యక్తి వరకు అందేలా అధికారులు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి ప్రజల నుండి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అందరు ప్రజా సమస్యలను తీర్చటంలో మంచిగా విధులు నిర్వహిస్తున్నారని ఇలాగే ఎల్లపుడు విధులు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి లో భూ సమస్యలకి సంబంధించి 22 దరఖాస్తులు,డి ఆర్ డి ఎ కి 9 ధరఖాస్తులు, పంచాయతీ రాజ్ శాఖకి 6 ధరఖాస్తులు మిగిలిన 21ధరఖాస్తులు వివిధ శాఖలకి సంబందించి వచ్చాయని మొత్తం 58 దరఖాస్తులు వచ్చాయని తదుపరి పరిశీలనకై అర్జీలను సంబంధిత అధికారులకి అందజేశారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డి యమ్ హెచ్ ఓ అశోక్, డి పి ఓ యాదయ్య, డి ఈ ఓ అశోక్, సి పి ఓ కిషన్, సంక్షేమ అధికారులు లత, శంకర్, జగదీశ్వర్ రెడ్డి,అధికారులు, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 6 ఫిర్యాదులు



**మిర్యాలగూడ, మార్చి 24 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజావాణిలో సుమారు ఆరు ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.శ్రీనివాస్ శర్మ తెలిపారు. అనంతరం ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజావాణిలో మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, డిఎల్పిఓ రాఘవరావు, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత, హార్టికల్చర్ ఆఫీసర్ ఎస్కె నసీమ మెహరిన్, పంచాయతీ రాజ్, నీటిపారుదల, ఆర్డబ్లుఎస్, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ డిఇఇలు వెంకటేశ్వరరావు, ఎంబి బేగ్, పాపారావు, ఎండి. అహ్మదుల్లా, మోతిలాల్, ఎఇఇ మానస, విద్యుత్ సబ్ ఇంజనీర్ జి.నవీన్, మునిసిపల్ జెఎ శంకర్ లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్

**రాయపర్తి అక్షిత ప్రతినిది**

మండల కేంద్రానికి చెందిన బొమ్మెర సతీష్ ఇటీవల మరణించగా వారికుటుంబ సభ్యులను, గత కొద్ది రోజుల క్రితం తండ్రి బమ్మెర సతీష్ మరణించగా అనాథగా మారిన బొమ్మెర సాయి ప్రియను పరామర్శించి, మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి పదివేల ఆర్థిక సహాయాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. అనంతరం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన తిరుపతి ఎల్లమ్మ, తిట్టకుంట తండా కు చెందిన బానో త్ బేస్య బద్రి, కొండూరు గ్రామానికి చెందిన అంగడి పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల 50 కేజీల బియ్యం 5 కేజీల ఆయిల్ క్యాన్ అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, ఎస్ఆర్ ఆర్ ప్రతినిధి లెతాకుల రంగారెడ్డి, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతా కుల సుధాకర్ రెడ్డి, కొండూరు మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నరసయ్య, కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు దేశబోయిన ఉపేందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్, పార్టీ ముఖ్య నాయకులు ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, గబ్బెట యాకయ్య, ఎల్ల స్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.



# వాస్విక్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం...!

## ప్రారంభించిన సీఐ ఎం అబ్బయ్య...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కేంద్రం బస్టాండ్ వద్ద ప్రజల దాహార్తిని తీర్చడానికి నర్మెట సీఐ అబ్బయ్య చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజా సమస్యలను తీరుస్తూ మంచి మంచి కార్యక్రమాలు చేపడుతున్న వాస్విక్ చైర్మన్ వైస్ చైర్మన్ లను ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి, నూకల రమేష్ రెడ్డి, నూకల నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, పిల్లి ఆంజనేయులు, మహేష్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమమే టీజేఎఫ్ లక్ష్యం




## –జర్నలిస్టు కుటుంబ సభ్యులందరికీ హెల్త్ కార్డులు

## –ప్రెస్ క్లబ్ లో హెల్త్ కార్డుల జారీ కేంద్రాన్ని ప్రారంభించిన టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) పనిచేస్తోందని జర్నలిస్టు కుటుంబ సభ్యులందరూ తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజెఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి కోరారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మూడు రోజులపాటు మార్చి 24 నుండి 26 వరకు కొనసాగనున్న జర్నలిస్టుల హెల్త్ కార్డు జారీ ప్రక్రియ క్యాంప్ కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ రాత్రింబవళ్లు విధి నిర్వహణలో ఉంటూ ఉరుకుల పరుగుల జీవితంలో కంటికి నిద్ర లేకుండా పని జర్నలిస్టులకు తప్పకుండా హెల్త్ కార్డు కలిగి ఉండాలని సూచించారు.ఎవరో వస్తారు మరెవరో ఆదుకుంటారని వారికోసం ఎదురు చూస్తే ప్రయోజనం ఉండదని మనకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఐదు లక్షలు విలువైన వైద్యాన్ని ఉచితంగా ఈ కార్డు ద్వారా పొందవచ్చని జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల కోసం హెల్త్ కార్డుల జారీ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సెంటర్ వద్ద ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ కు అనుసంధానం అయి ఉంటే 2 సార్లు ఓటిపి చెప్పి వెంటనే హెల్త్ కార్డులు వెంటనే పొందవచ్చని పేర్కొన్నారు.జర్నలిస్టుల సంక్షేమం, వారి శ్రేయస్సే ముఖ్యమని తమ టీజెఎఫ్ యూనియన్ నిరంతరం ముందు ఉండి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజెఎఫ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, యూనియన్ నాయకులు అంతోటి శ్రీనివాస్, కె. గోవింద్, ఉల్లోజి రమేష్, రోషి రెడ్డి, ఎస్ డి న్యూస్ యాదగిరి, పిసి డబ్ల్యు నరేష్, జీకే న్యూస్ నరేష్, కంప్యూటర్ టెక్నికల్ ఇంచార్జ్ వెంకట్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

మునుగోడు మండలంలో గౌరవ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వచ్చిన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండలంలో 86 మంది లబ్ధిదారులకు అందజేయడం జరిగింది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ పేద ప్రజలకు అండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ అని చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారుఈ నెల 30 వ తారీకు నుండి రాష్ట్రం లో ఉన్న ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు రాబోతున్న పేదలందరికీ ప్రతి రేషన్ కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం నరేందర్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్న రెడ్డి, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ , మాజీ సర్పంచులు జాల వెంకన్న యాదవ్, మిరియాల వెంకన్న మాధగోని రాజేష్ గౌడ్, పాల్వాయి జితేందర్ రెడ్డి , తాటికొండ సైదులు, గోపగోని పాపయ్య ,నడింపల్లి యాదగిరి,ఆరేళ్ల సైదులు, సాగర్ల లింగస్వామి పందుల భాస్కర్, జిట్టగోని యాదయ్య, నకరికంటి యాదయ్య, జక్కల శీను, దోటి వెంకన్న పాల్గొన్నారు.

# ప్రజావాణి లో పరిష్కరం కానీ సమస్యను బాదితులకు తెలుపండి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆధనవు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు వరంగల్ సత్యపల్ రెడ్డి,నర్సంపేట ఉమరాణి లతో కలసి జిల్లావ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై మొత్తం 85 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజా వాణిలో అధిక మొత్తం లో రెవెన్యూ శాఖ ,కలెక్టరేట్ కి సంబందించిన దరఖాస్తులు వచ్చాయి అవి రెవెన్యూ శాఖకు 20 కలెక్టరేట్ పరిపాలన విభాగం కి 14 రాగా మిగతా వి వివిధ శాఖలకు సంబంధించిన పలు సమస్యల పై దరఖాస్తులు స్వీకరించారు.సీఎం ప్రజావాణిలో స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మండల ప్రత్యేక అధికారులతో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేపడుతున్న చర్యలు, విద్యుత్ సరఫరా, తదితర అంశాలపై మండలాల వారీగా కులంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు.మార్చి 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు నిర్వహించ నున్న రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తి దారుల సంఘం మేళలో సంబంధిత అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులు వివిధ శాఖల వారీగా 974 రాగా వాటిలో 65 మాత్రమే పరిష్కరించడం జరిగిందని మిగతా దరఖాస్తులను పరిష్కరించే విలున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పరిష్కరించుటకూ వీలు లేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరించ బడదో దరఖాస్తు దారుడికి వివరించే ప్రయత్నం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్య దేవి, ఆర్డీఓ లు , జిల్లా అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఏదులాపురం జడ్పీ స్కూల్ సమస్యలను పరిష్కరిస్తున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ ఎదులాపురం నందు గల జడ్పీ హెచ్ ఎస్ స్కూల్ సమస్యలను ప్రధానోపాధ్యాయురాలు ఉపాద్యాయులు తమ స్కూల్ సమస్యలు అయిన విద్యుత్ దీపాలు వాటికి సంబంధించిన సర్వీస్ వైర్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలని సురేష్ నాయక్ దృష్టికి తీసుకు రాగ తక్షణమే స్పందించి మున్సిపల్ కమిషనర్ శ్రీ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగా వెంటనే 5 విద్యుత్ డూమ్ లైట్లు సమకూర్చి వాటికి సంబంధించిన సర్వీస్ వైర్ స్విచ్ బోర్డు కు తన సొంత నిధులతో భూక్యా సురేష్ నాయక్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఏ సమస్య వచ్చిన వారికి తప్పకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.



# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా (66) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఘనపూర్ (స్టేషన్) మండలం, స్థానికంగా నివాసం ఉంటున్న కె. రాజు రెవెన్యూ శాఖకు సంబంధించి తన రెండు ఎకరాల ఆరు గుంటల వ్యవసాయ భూమి పక్కన వాల్టా చట్టం - 2004కు విరుద్ధంగా బోరు వేసి, తమ బోరును నడవకుండా చేసినందున వారిపై తగు చర్యలు తీసుకొనుట కొరకు దరఖాస్తు చేసుకున్నారు. శివునిపల్లి గ్రామం, ఘనపూర్ (స్టేషన్) మండలానికి చెందిన కటకం వెంకట శ్రీధర్, తన ఇరవై ఒక్క గుంటల భూమి నందు అక్రమ ఇంటి నిర్మాణాన్ని నిలుపుదల చేయుట గురించి దరఖాస్తు చేసియున్నారు. ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గం, స్థానికంగా నివాసం ఉంటున్న



చింతకుంట నరసింహారెడ్డి, తన నాలుగు గుంటల భూమి 2008లో ఘనపూర్ (స్టేషన్) లోని రిజర్వాయర్ లో భూసేకరణలో తీసుకోగా, అందుకు గాను రూ. 9,52,768 నష్ట పరిహారం వచ్చాయని, వాటిని తాను తీసుకోలేదని, ఆ డబ్బులను ఫార్మ్-ఈ ద్వారా సరెండర్ చేశారని, కావున తన సమస్యను పరిష్కరించి డబ్బులను ఇప్పించుటకు ఆర్జీ ద్వారా కోరారు. నాగారం గ్రామం, లింగాల ఘనపురం మండలానికి చెందిన కెమిడి రమేష్, తమ పది గుంటల భూమి కాలువ కింద కూలిపోవడం జరిగినందున ఎటువంటి నష్ట పరిహారం పొందలేదని, కావున నష్ట పరిహారం అందించగలరని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం సమర్పించనైనది. కోలుకొండ గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన జూకంటి ఐలయ్య, తన 3.04 గుంటల భూమికి సంబంధించిన పట్టా పాసు బుక్కులు మంజూరు అయ్యాయని, వాటిని జారీ చేయుట కోరుతూ దరఖాస్తును సమర్పించినారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండలాల స్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సరైన విధంగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఈ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేసి, ఈ నెల 31 లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే తాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికాబద్ధంగా వేసవి కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఎంపిక చేసిన 12 గ్రామాల్లో మార్కింగ్ ను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి.....

## మాల మహానాడు సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ.....




**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 29న సూర్యాపేట జిల్లాలో జరిగే మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ పిలుపునిచ్చారు. సోమవారం అల్వాల పురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆత్మగౌరవ సభకు సంబంధించిన కరపత్రాన్ని మాల మహానాడు నాయకులతో కలిసి ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరూ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గం కన్వీనర్ గుజ్జు ఆం జనేయులు, నడిగూడెం మండల మాల మహానాడు అధ్యక్షులు కొమ్ము రమేష్, జిల్లా మాల మహానాడు యూత్ అధ్యక్షులు కందుల శ్రీకాంత్, మహిళా నాయకురాలు అరుణ, ఇంద్రజ, వీరబాబు, నాగరాజు, సాయి, లవ కుమార్ పాల్గొన్నారు.........

# శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

బొమ్మలరామారం: మండలం చీకటిమామిడి గ్రామంలో శ్రీ తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవంలో స్వామి వారి కళ్యాణంకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎంపీపీ సుధీర్ రెడ్డి, ఆలయ చైర్మన్ బల్ రామ్, మండలపార్టీ అధ్యక్షులు వెంకటేష్, మాజీ సర్పంచులు శ్రీనివాస్, నవీన్ గౌడ్, పోషంరెడ్డి, ఆంజనే యులు, శ్రీశైలం, భరత్, శ్రీకాంత్ గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

## మున్సిపల్ కమిషనర్ నాగేందర్

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని చేర్యాల మున్సిపల్ కమిషనర్ నాగేందర్ అన్నారు. సోమవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక అంగడి బజారు లో మాజీ మంత్రి కీర్తిశేషులు నిమ్మ రాజారెడ్డి - రమాదేవి జ్ఞాపకార్థంగా, వారి మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి-అనిత దంపతుల కుమారుడు నిమ్మ నిఖిల్ రెడ్డి తో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన నిఖిల్ రెడ్డి ని అభినందించారు. అనంతరం నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలం ఉన్నందున బాట సారులు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో అసెంబ్లీలో సంపూర్ణ మద్దతు తెలిపిన తుమ్మల కు కృతజ్ఞతలు

## -డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను జూబ్లీహిల్స్ లో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన మాదిగ సంఘాలనాయకులు. ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ అమలు కోసం పోరాటం చేసిన అమరులైన అమరుల త్యాగాల ఫలితం వర్గీకరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధ కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ యావత్ మాదిగ జాతి ప్రభుత్వానికి మద్దతు తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇటికల లత కూసపాటి శ్రీనివాస్ కుక్కల వెంకటరమణ చిలపాక రమణ జంగం వెంకయ్య సగ్గుర్తి వంశీ సురేష తదితరులు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికల లక్ష్యం శ్రేష్ఠ భారత్ నిర్మాణం

**రాయపర్తి అక్షిత ప్రతినిది**

భారత్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే జమిలి ఎన్నికల నిర్వహణతోనే సాధ్యం అవుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్ అన్నారు. రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో మండల పార్టీ ఆఫీస్ లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై జరిగిన సెమినార్ లో వారు మాట్లాడుతూ ప్రజాధనంతో పాటు ప్రభుత్వాల కార్యనిర్వహణ సమయం వృధా అవుతుందని అన్నారు. గత కాంగ్రెస్ పాలనలో దేశం ఆస్తిత్వం పాలుకావడానికి ప్రధానకారణం పార్లమెంట్ ఎన్నికలతో అసెంబ్లీ ఎన్నికల్లో ఆస్థిరత తీసుకరావడంతో దేశం ప్రతి రెండూ నెలాలకొకసారి ఎన్నికల జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నరేందర్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగందుల శ్రవణ్ బీజేవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్ బీజేవైఎం వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ సీనియర్ నాయకులు బ్రహ్మం బీజేవైఎం మండల అధ్యక్షుడు మంచాల సుమన్ బిజెపి మండల నాయకులు నిమ్మల అనిల్ మందపురి రాజు రాజశేఖర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# తిరుమలగిరిలో మరో మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :-**




వ్యాపార వాణిజ్యపరంగా దిన దిన అభివృద్ధి చెందుతున్న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ప్రజల విద్యార్థుల రైతుల సౌకర్యార్థం మరో మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. తిరుమలగిరి మున్సిపల్ తో పాటు మండల పరిధిలో 25వేల మంది పైచిలుకు జనాభా కలిగిన తిరుమలగిరి మండల కేంద్రంలో మరో మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రంలో ఒకటే మీసేవ ప్రభుత్వం ఏర్పాటు చేయడం మూలంగా నిర్వాహకులు మండల కేంద్రంలో ఉన్న గ్రామాలు జలాల్ పురం మామిడాల వెలిశాల గుండె పూరి బండ్లపల్లి గ్రామాలు 10 నుండి 15 కిలోమీటర్ల దూరం నుండి తిరుమలగిరి మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో ఉన్న మీసేవ కేంద్రంలో రైతులకు విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం వివిధ వివిధ పథకాల కోసం దరఖాస్తు చేయడానికి వచ్చిన అభ్యర్థులకు రెండు నుండి మూడు రోజులు సమయం పడుతుందని సకాలంలో అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని పలువురు తెలిపారు. మీ సేవ కేంద్రానికి వివిధ పోటీ పరీక్షల కోసం ప్రభుత్వ పథకాలు రైతు భరోసా తో పాటు వివిధ సంక్షేమ పథకాల కోసం కుల ఆదాయం తో పాటు పలు సర్టిఫికెట్ల కోసం వచ్చిన వారికి మీ సేవ నిర్వాహకులు సరైన సమయంలో అందించకపోవడంతో వారు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు తోపాటు వివిధ ఉద్యోగాల కోసం కళాశాలలో ప్రవేశాల కోసం యల్ ఆర్ యస్ కోసం తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. అలాగే గతంలో తిరుమలగిరి మండల కేంద్రంలో మరో మీసేవ కోసం దరఖాస్తు చేసుకున్న ఇక్కడ ప్రస్తుతం మీసేవ నిర్వాహకులు కావాలనే కోర్టులో పిటిషన్ వేసి మరో మీ సేవ కేంద్రం రాకుండా అడ్డుకున్నారని అలాగే ఈ మీసేవ నిర్వాహకుల అక్రమాలకు కొంతమంది తాహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది పరోక్షంగా సహకరిస్తు0దడతో వారు ఆడింది ఆట పాడింది పాటగా నడుస్తుందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తిరుమలగిరి మండల కేంద్రంలో మరో మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను స్వాగతించి సన్మానించిన సబ్ కలెక్టర్



**మిర్యాలగూడ, మార్చి 24 అక్షిత ప్రతినిధి :**

ఎంఎల్ఏ కోటాలో ఎంఎల్సిగా ఎన్నికైన కె.శంకర్ నాయక్ సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటిను సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఎంఎల్సి కె.శంకర్ నాయక్ ను స్వాగతం పలికి పూల మొక్క, సంత్ సేవలాల్ చిత్రపటం, శాలువాతో సన్మానించారు. వారితో పాటు డిఏఓ శ్రీనివాసశర్మ, తహశీల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్ లాల్, పుష్పలత, సురేష్, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, మండల వ్యవసాయ అధికారి సైదానాయక్, ఆర్ఐ రామకృష్ణ, సత్యనారాయణ, ఎంఇఓలు బాలాజీనాయక్, బాలునాయక్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, దామరచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, జమాల్ సన్మానించారు.

# ముగింపు దశకు చేరుకున్న బ్రహ్మోత్సవాలు

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. బ్రహ్మోత్సవాలు ముగింపు దశ చేరనుండడంతో స్వామివారి దర్శనానికి భక్తులు భారీగా తరిలొచ్చారు. ఆదివారం రాత్రి జరిగే అగ్ని గుండాల ప్రవేశంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి. అగ్నిగుండాల కార్యక్రమం లో పాలు పంచుకోవడానికి తరలి వస్తున్నారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతాలు ఎటు చూసినా భక్తులతో కిక్కిసిపోయాయి. స్వామివారి దర్శనానికి గంటలకు పైగా సమయం పట్టింది. రద్దీకి తగ్గట్లు భక్తులకు కావలసిన ఏర్పాట్లను వర్గాలు సమకూర్చాయి. భక్తులు శనివారం రాత్రికి క్షేత్రానికి చేరుకున్నారు. ఆదివారం వెకువ జామున లేచి ఆలయ సమీపంలో ఉన్న పుష్కరిణిలో స్నానాలు ఆచరించి, స్వామివారి దర్శనార్థం వేకువజామున నాలుగు గంటల నుండి క్యూ లైన్ లో నిలుచున్నారు. స్వామివారి ఆలయ ద్వారం తెరవగానే గర్భగుడిలో ఉన్న మల్లన్న స్వామిదర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులు మొక్కుల్లో భాగంగా బోనం నైవేద్యంగా సమర్పించి, కమండపం గంగిరేణి చెట్టు కింద పట్నాలు వేసి అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని వేడుకున్నారు. అదేవిధంగా గుట్టపైనున్న ఎల్లమ్మ తల్లికి డప్పు చప్పులతో, శివసత్తుల పూనకాల మధ్య బోనాల నువ్వు ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. మొక్కులో భాగంగా ఒడిబియాలు, చిరె,సారె సమర్పించి, కరుణించమని వేడుకున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి కే రామాంజనేయులు తో పాటు పాలకమండలి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్, అంజిరెడ్డి ఏ ఈ ఓ బుద్ధి శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

### అగ్నిగుండాల ప్రవేశానికి సర్వం సిద్ధం

బ్రహ్మోత్సవాలలో చివరి ఘట్టమైన అగ్నిగుండాలకు కావలసిన ఏర్పాట్లను ఆలయ అధికారులు పాలకమండలి సభ్యులు పర్యవేక్షించి పనులు పూర్తి చేశారు. అగ్నిగుండాల ప్రవేశ కత్రువుకు తోట బావి వేదిక అయింది. అగ్నిగుండాలను దాటడానికిరాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారు.